


అందాల విందు






వానకురిస్తే చెట్టూచేమా పండగ చేసుకుంటాయి. వాలిన మబ్బులతో ఊసులాడుతాయి. చినుకు సంగమంతో పచ్చదనం పురుడు పోసుకుంటుంది. వాగులు వంకలు కొండల్లో జలధారలు.. ఉరికే జలపాతాలు.. తడిచి తలకిబోసుకున్న అడివి అందాలు.. కొండలపై లే ఎండ మెరుపులు.. కిలకిల విరిసే పువ్వులు.. కళకళలాడుతూ ఎగిరే సీతాకోకచిలుకలు.. తిరుమలకు వచ్చే యాత్రికులకు ఈశాన్యరుతుపవనాలు కనువిందు చేస్తున్నాయి. తిరుపతి నుంచీ తిరుమల చేరుకునేదాకా ఆరబోసిన అందాలను చూస్తూ పరవశులవుతున్నారు. బుధవారం కపిలతీర్థం, మాలాడగుండం ఉధృత రూపాలను ప్రదర్శించగా అవ్వాచారికోన నడకదారి సహా అనేక చోట్ల చిన్నచిన్న జలపాతాలు జాలువారుతూ కనిపించాయి.

\- స్టాఫ్ ఫొటోగ్రాఫర్లు, తిరుపతి, ఆంధ్రజ్యోతి






కారిడార్ అంచనా వ్యయం	:	రూ.3.04 లక్షల కోట్లు
చెన్నై- హైదరాబాదు నిడివి	:	760 కిలోమీటర్లు
జిల్లాలో కారిడార్ వెళ్లేది	:	130.58 కిలోమీటర్లు
ఇందులో అటవీ ప్రాంతం	:	6.815 కిలోమీటర్లు
సేకరించాల్సిన భూమి	:	391.74 హెక్టార్లు
అందులో అటవీ భూమి	:	20.445 హెక్టార్లు



జిల్లాకు బుల్లెట్ రైళ్లు!

- తిరుపతి మీదుగా హైదరాబాదు- చెన్నై హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్
- దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదన

తిరుపతి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): జిల్లాకు మరో మహత్తర ప్రాజెక్టు రానుంది. దక్షిణ మధ్య రైల్వే ప్రతిపాదించిన హైదరాబాదు- చెన్నై హైస్పీడ్ ఎలివేటెడ్ రైల్ కారిడార్ జిల్లా మీదుగా వెళ్లనుంది. ఈ రైల్వే మార్గం రేణిగుంట విమానాశ్రయానికి కనెక్ట్ కానుంది. జిల్లాలో గూడూరు, రేణిగుంట విమానాశ్రయం వద్ద రైల్వే స్టేషన్లు ఏర్పాటు కానున్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్ర నివేదికను వచ్చే ఏడాది మార్చిలో రైల్వే బోర్డుకు అందజేయనుంది. బోర్డు ఆమోదం పొందితే వచ్చే ఏడాది బడ్జెట్‌లో నిధుల కేటాయింపు జరిగే అవకాశముంది. హైదరాబాదు నుంచీ దాచేపల్లి వద్ద ఏపీలో ప్రవేశించే రైల్వే కారిడార్ నుంచి నంబూరు, గుంటూరు, చీరాల, ఒంగోలు, కావలి, నెల్లూరు, గూడూరు, రేణిగుంట విమానాశ్రయం మీదుగా ఏపీలో 504 కిలోమీటర్లు ప్రయాణించి, చెన్నై ఔటర్ రింగ్‌రోడ్డుకు చేరుకుంటుంది. అక్కడ్నుంచి చెన్నై సెంట్రల్ స్టేషన్‌కు కనెక్ట్ కానుంది. ప్రాథమిక డిజైన్‌లో రైల్వే కారిడార్ రేణిగుంట విమానాశ్రయాన్ని కనెక్ట్ చేస్తోంది. కాకపోతే ఎయిర్‌పోర్టు వద్దా లేదా రేణిగుంటకు వెలుపల స్టేషన్ నిర్మాణానికి కూడా రెండు ప్రత్యామ్నాయాలను ప్రతిపాదించింది. విమానాశ్రయంతో కనెక్ట్ చేస్తే విదేశాలు, దూర ప్రాంతాల నుంచీ వచ్చే యాత్రికులకు సౌకర్యంగా ఉంటుంది. దీంతో తిరుపతి ప్రాధాన్యం మరింత పెరగనుంది.

గంటకు 320 కిలోమీటర్ల వేగం

హైదరాబాదు-చెన్నై హైస్పీడ్ ఎలివేటెడ్ కారిడార్‌లో భాగంగా నిర్మించే నూతన రైల్వే మార్గాన్ని గంటకు 350 కిలోమీటర్ల వేగంతో బుల్లెట్ రైళ్లు ప్రయాణించేలా డిజైన్ చేశారు. అయితే ఆపరేషనల్ స్పీడు మాత్రం గంటకు 320 కిలోమీటర్లుగా నిర్ణయించారు. రైల్వే ట్రాక్ నుంచీ సిగ్నలింగ్ సిస్టమ్, స్టేషన్ల వరకూ అన్నీ అత్యాధునికంగా ఏర్పాటు కానున్నాయి. రైల్వే స్టేషన్లు కూడా కనీసం 50 ఎకరాల విస్తీర్ణంలో ఏర్పాటవుతాయని సమాచారం. అన్నీ అనుకున్నట్టు జరిగితే మరో రెండు మూడేళ్లలో జిల్లా మీదుగా బుల్లెట్ ట్రైన్లు దూసుకుపోయే అవకాశముంది



తిరుమలలోని అతిథి గృహంలో సీఎస్‌కె సీఈవో, ఎండీ విశ్వనాథన్

బూందీపోటులో ఆధునిక యంత్రాలు

- మరో థర్మిక్ ఎక్స్‌ట్రాక్షన్ ట్యాంక్ నిర్మాణం
- రూ.1.5 కోట్లు కేటాయించిన సీఎస్‌కే సంస్థ

తిరుమల, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): తిరుమలలో లడ్డూ ప్రసాదాలకు వినియోగించే బూందీ తయారీ కోసం మరో 10 వేల లీటర్ల థర్మిక్ ఎక్స్‌ట్రాక్షన్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయనున్నారు. కోటిన్నర వ్యయంతో పనులు సాగుతున్నాయి. పోటులో అగ్నిప్రమాదాలకు అవకాశం లేకుండా థర్మో ఫ్లూయిడ్ కడాయ్ సిస్టమ్‌తో కూడి బూందీ తయారీ కేంద్రాన్ని రూ.10కోట్లతో 2020లో ఏర్పాటు చేశారు. చెన్నై సూపర్ కింగ్స్ (సీఎస్‌కే) సంస్థ విరాళంగా ఈ మొత్తాన్ని సమకూర్చింది. ఈ వ్యవస్థకు థర్మిక్ ఆయిల్ సరఫరా చేసే 10 వేల లీటర్ల సామర్థ్యంగల థర్మిక్ ట్యాంక్‌ను ఏర్పాటు చేశారు. మరింత బూందీ తయారీకి అదనంగా 10 వేల లీటర్ల థర్మిక్ ట్యాంక్ అవసరమని టీటీడీ భావించడంతో సీఎస్‌కే అధినేత శ్రీనివాస్ దీని ఏర్పాటుకు ముందుకొచ్చారు. ప్రస్తుతమున్న ఎంఎస్(మైల్డ్ స్టీల్) పైప్ లైన్‌ను తొలగించి దీని స్థానంలో ఎస్ఎస్ (స్టెయిన్‌లెస్ స్టీల్) పైప్ లైన్‌ను ఏర్పాటు చేస్తున్నారు. బూందీ పిండి, చక్కెర పాకం నేరుగా కడాయిల్లోకి చేరేలా పైప్‌లైన్ సిస్టమ్, అధునాత కన్వేయర్‌బెల్ట్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో ఉన్నారు. వటికి దాదాపు రూ.5 కోట్లు అవసరమవుతాయని అంచనా వేయగా శ్రీనివాసన్ అంగీకరించినట్టు అధికారులు తెలిపారు. వీటికి సంబంధించి టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరితో సీఎస్‌కే సీఈవో, ఎండీ విశ్వనాథన్, టెక్నికల్ కన్సల్టెంట్ శంకర్, రఘునాథన్ బుధవారం చర్చించారు. స్వామి లడ్డూప్రసాదం తయారీలో తాము భాగస్వాములు కావడం సంతోషంగా ఉందని విశ్వనాథన్ 'ఆంధ్రజ్యోతి'తో అన్నారు.

CTBTA DATE 23-10-2025
TODAY'S LIVE BIRDS & CHICKEN PRICES
CHITTOOR TIRUPATI BROILER TRADERS ASSOCIATION

టుడే సప్లై రేట్	117/-	డ్రెస్డ్ స్కిన్‌తో	210/-
రిటైల్ లైవ్ బర్డ్	142/-	స్కిన్‌లెస్	235/-

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయబడినది



శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో బుధవారం ఆకాశదీపం కన్నులపండువగా వెలిగించారు. కార్తీక మాసం సందర్భంగా ప్రతి రోజు ఈ ఆకాశదీపాన్ని వెలిగిస్తుంటారు. ఊంజల్ మండపం వద్ద కార్తీక దీపానికి పూజలు చేసి స్తూపానికి జ్యోతిని అమర్చి ఆకాశదీపంగా ఎగురవేశారు.



ఆకాశదీపానికి పూజలు

నేడూ విద్యాసంస్థలకు సెలవు

తిరుపతి(విద్య), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల కారణంగా జిల్లాలో అన్ని విద్యాసంస్థలకు గురువారమూ సెలవు ప్రకటించాలని కలెక్టర్ వెంకటేశ్వర్ ఆదేశించారు. ఆమేరకు ప్రభుత్వ, ప్రైవేటు, అన్‌ఎయిడెడ్, ఎయిడెడ్ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు, అంగన్వాడీలకు సెలవు ప్రకటించాలని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి రాజశేఖర్‌రెడ్డి, డీఈవో కేవీఎస్ కుమార్ ఆయా శాఖల అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.

పొలాల్లో ఏనుగుల బీభత్సం

చంద్రగిరి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం ఎ.రంగంపేట పరిధిలో మూడు రోజులుగా ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. బుధవారం తెల్లవారుజామున 9 ఏనుగుల గుంపు కందులవారిపల్లె, కూచువారిపల్లెలో అటవీ ప్రాంత సమీపంలోని పంట పొలాలపై విరుచుకుపడ్డాయి. వరి, అరటి, కొబ్బరి తోటలను తొక్కేశాయి. పెన్సింగ్‌ను, నీటి పైపులను కూడా ధ్వంసం చేశాయి. తర్వాత నాగపట్ల వెస్ట్ బీట్ పరిధిలోని అటవీ ప్రాంతంలోకి వెళ్ళాయి. ఏనుగుల దాడిపై అటవీశాఖ అధికారులకు రైతులు సమాచారమందించారు. వారు చేరుకుని ఏనుగులు గుంపును తరిమేందుకు బాణసంచా కాలుస్తూ, డప్పులు వాయించారు. రాత్రిపూట అప్రమత్తంగా ఉండాలని రైతులకు, ప్రజలకు అటవీ శాఖ అధికారులు సూచించారు.



కందులవారిపల్లెలో ధ్వంసమైన వరి

జేఎన్‌టీయూకు అనుసంధానంగా 'స్కిట్'

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): స్కిట్ కళాశాలను జేఎన్‌టీయూకు అనుసంధానం చేస్తూ మంగళవారం రాత్రి రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. నాలుగేళ్ల కిందట మూతపడిన స్కిట్‌ను జేఎన్‌టీయూతో అనుసంధానం చేస్తూ తిరిగి ప్రారంభించేలా ఇటీవల ప్రభుత్వం కసరత్తు చేసిన విషయం తెలిసిందే. కౌన్సెలింగ్ ప్రక్రియ పూర్తయింది. 40మంది విద్యార్థులు అడ్మిషన్లు పొందారు. అధికారికంగా స్కిట్ కళాశాల భవనాన్ని ముక్కంటి ఆలయం నుంచి జేఎన్‌టీయూకు 33 ఏళ్లపాటు లీజు ప్రాతిపదికన కేటాయిస్తూ తుది జీవో విడుదలైంది. దీంతో తరగతుల ప్రారంభానికి అన్ని ప్రక్రియలు పూర్తయ్యాయి. త్వరలోనే తరగతులు ప్రారంభానికి అధికారులు శ్రీకారం చుట్టనున్నారు.

ముంచెత్తిన వాన | వరదల తీవ్రతపై డ్రోన్లతో నిఘా | - వివరాలు 8లో -

తడకు చేరుకున్న ఎస్‌డీఆర్ఎఫ్ బృందం

తడ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు అధికార యంత్రాగం పూర్తిగా సన్నద్ధమైంది. ప్రతి పంచాయతీకి ప్రత్యేక అధికారుల నియమాకాన్ని చేపట్టారు. ఎస్‌డీఆర్ఎఫ్ బుధవారం రాత్రి తడకు చేరుకుంది. అలాగే, కాళంగి రిజర్వాయర్ నాలుగు గేట్లను ఎత్తి నీటిని విడుదల చేస్తుండడంతో నదీ పరివాహక గ్రామాల్లో అప్రమత్తం చేశారు. మండలంలో మూడు చోట్ల పునరావాస కేంద్రాలను సిద్ధం చేశారు. ప్రజలను తరలించేందుకు వాహనాలనూ సిద్ధంగా ఉంచారు.

APSRTC
టెండరు ప్రకటన
పల్లె వెలుగు

తిరుపతి జిల్లా పరిధిలోని వివిధ డిపోలకు సంబంధించిన బస్ స్టేషన్‌లలో స్టాల్స్/ షాపులు, ఖాళీ స్థలము/ఫాస్ట్ ఫుడ్స్ మొ॥ వ్యాపారములు చేసుకొనుటకు అనుభవం ఆసక్తి కలిగిన ఏజెన్సీల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. (1) టెండరు ఫారములు సంబంధిత డిపో మేనేజర్ల వారి కార్యాలయములలో తేది.24-10-2025 నుండి తేది.03-11-2025 వరకు అన్ని ఆఫీసు పనిదినములలో ఉ॥10.30 గం॥ల నుండి సా॥5.00 గం॥ల వరకు మరియు తేది.04-11-2025 మ॥1.00 గం॥ల వరకు అమ్మబడును. (2) పూర్తి చేసిన టెండరు ఫారములు తేది.04-11-2025న మ॥2.00 గం॥ల లోపున జిల్లా ప్రజా రవాణా అధికారి వారి కార్యాలయం, తిరుపతి నందు ఏర్పాటు చేసిన టెండరు బాక్సు నందు వేయవలెను. అదేరోజు మ.3.00 గం॥లకు టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. (3) పూర్తి వివరములకు మా వెబ్‌సైట్ : https://www.apsrtc.ap.gov.in లో tenders ను చూడగలరు. (4) ఎట్టి కారణము చూపకుండా టెండర్లు అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు మరియు రద్దుచేయుటకు APSRTC కి పూర్తి అధికారము కలదు.

నెం. O2/122(69)/2025-DPTO(T), తేది:17-10-2025 సం/- జిల్లా ప్రజా రవాణా అధికారి, తిరుపతి.

వేదోక్తంగా కోటి బిల్వార్చన

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాలయంలో కోటి బిల్వ, కుంకుమార్చనను బుధవారం ప్రారంభించారు. కార్తీక మాసం సందర్భంగా ఉదయం 8.45 గంటలకు స్వామి సన్నిధిలో బిల్వార్చన, అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చన ప్రారంభించారు. మధ్యాహ్నం 12.30గంటల వరకు మూడు కాలాల పాటు సాగించారు. తిరిగి సాయంత్రం 5.30గంటల నుంచి 7 గంటల వరకు నాల్గో కాలం అర్చన చేశారు. దీంతో తొలిరోజు అర్చన ముగిసింది.



పూజలు చేస్తున్న వేదపండితులు

జిల్లా అంబుడ్స్ పర్సన్‌గా బి.మురళి


తిరుపతి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి జిల్లా అంబుడ్స్ పర్సన్‌గా బి.మురళి నియమితులయ్యారు. విధుల్లో చేరినప్పటి నుంచి రెండేళ్లపాటు ఆయన ఆ పదవిలో కొనసాగనున్నారు. ఉపాధి హామీపై కూలీలు, ఇతరులు చేసే ఫిర్యాదులను స్వీకరించడం, విచారణ జరిపి అవార్డులు జారీ చేయడం అంబుడ్స్‌పర్సన్ ప్రధాన విధి.

25వరకు సెలవుపై కలెక్టర్

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కలెక్టర్ వెంకటేశ్వర్ వ్యక్తిగత పనుల నిమిత్తం శనివారం వరకు సెలవుపై వెళ్లారు. తిరిగి ఆదివారం నుంచి యధావిధిగా విధుల్లో ఉండనున్నారు. తుపాన్ నేపథ్యంలో ఎప్పటికపుడు జిల్లా అధికారులతో సమీక్షిస్తూ పలు సూచనలు, సలహాలు ఇస్తున్నారు. ఇక క్షేత్రస్థాయిలోని లోతట్టు ప్రాంతాల్లో ఇన్‌ఛార్జి జేసీ మౌర్య పర్యటిస్తున్నారు.

దేవదాయ ఆర్జేసీకి జేసీగా అదనపు బాధ్యతలు

తిరుపతి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దేవదాయశాఖ తిరుపతి రీజనల్ జాయింట్ కమిషనర్ (ఆర్జేసీ) చంద్రశేఖర్ ఆజాద్‌కు ప్రభుత్వం ఆ శాఖ ఎస్టేట్స్ విభాగం జాయింట్ కమిషనర్ (జేసీ)గా అదనపు బాధ్యతలను అప్పగించింది. గొల్లపూడిలోని దేవాదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలోని ఎస్టేట్స్ విభాగానికి ప్రస్తుతం భ్రమరాంబ జాయింట్ కమిషనర్‌గా వున్నారు. ఆమె ఈనెలాఖరున పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఆ పోస్టులో తిరుపతి ఆర్‌జేసీ ఆజాద్‌ను పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.



చంద్రగిరి | స్థానిక వార్తలు | ఆంధ్రజ్యోతి | తిరుపతి | www.andhrajyothy.com

శాస్త్రోక్తంగా గణపతి హోమం



రామచంద్రాపురం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కమ్మకండ్రిగ ఆది ఆంధ్రవాడ రేణుకా ఎల్లమ్మ కుంభాభిషేకం మహోత్సవం సందర్భంగా బుధవారం గణపతి హోమం శాస్త్రోక్తంగా జరిగింది. వివిధ పూజల అనంతరం వాస్తు గణపతి, కాళీ హోమంనిర్వహించారు. అమ్మవారికి తిరుమంజనం నిర్వహించి మేళతాళ నడుమ ఊరేగించారు. కార్యక్రమంలో లంబోదరనాయుడు, దాత, సర్పంచ్ కావ్య వేణుగోపాల్‌నాయుడు దంపతులు పాల్గొన్నారు.

నేడు ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

పాకాల, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): దామలచెరువు మ్యాంగోనగర్ ఆర్ ఆర్ కల్యాణమండపంలో గురువారం పింక్ బస్సు ద్వారా ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు లయన్స్‌క్లబ్ రీజినల్ ఛైర్ పర్సన్ రామయ్య, జోన్ ఛైర్‌పర్సన్ నాగూర్ బాషా తెలిపారు. స్విమ్స్, లయన్స్‌క్లబ్ దామలచెరువు మ్యాంగో సంయుక్తంగా దీనిని నిర్వహిస్తున్నామన్నారు. పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

వచ్చేనెలలో రుద్రపాద ముక్కోటి ఉత్సవాలు

చంద్రగిరి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తొండవాడ స్వర్ణముఖినది ఒడ్డున వెలసిన అగస్త్యేశ్వరస్వామి ఆలయంలో నవంబరు 1 నుంచి 10వ తేదీ వరకు రుద్రపాదాల ముక్కోటి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ క్రమంలో తొలిరోజు ఉదయం విభూది అభిషేకం, సాయంత్రం ఉత్సవాలకు భూమిపూజ చేయనున్నారు. 2న అంకురార్పణ, కలశస్థాపన, మండపారాధన, గణపతి హోమం, ధ్వజారోహణం, పూర్ణాహుతి జరుగుతుంది. రాత్రి 7 గంటలకు మూషిక వాహనంపై వినాయకస్వామి, 3న ఉదయం మయూర వాహనంపై సుబ్రమణ్యంస్వామి, రాత్రి సింహ వాహనంపై ఆనందవల్లీ అమ్మవారు, 4న ఉదయం శేష వాహనం, రాత్రి భూత వాహనంపై స్వామి అమ్మవార్లను ఊరేగిస్తారు. 5వతేదీ రాత్రి నందీ వాహనంపై, 6న కామధేను వాహనంపై, 7న సూర్యప్రభ, చంద్రప్రభ వాహనాలపై, 8న కల్పతరువు వాహనంపై, 9న నంది, రావణాసుర వాహనాలపై స్వామిఅమ్మవార్లు దర్శనమిస్తారని ఆలయ ధర్మకర్త మొగిలి రఘునాథరెడ్డి వివరించారు.

పేదలకు అన్నదానం



తిరుపతి అర్బన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కేంద్ర హోం మంత్రి అమిత్‌షా జన్మదినం సందర్భంగా స్థానిక గాంధీరోడ్డులోని కస్తూర్బా కేంద్ర ట్రస్టు ఛైర్మన్ పీసీ రాయలు ఆధ్వర్యంలో బుధవారం భారీ కేక్ కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. పలువురికి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వెయ్యిమంది అన్నదానం చేశారు. ముఖ్యఅతిథిగా బీజేపీ నాయకులు అజయ్‌కుమార్ హాజరయ్యారు. బండి మధుసూదన్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

SCHEDULE

A.Ananda Kumar, M.Sc., M.A., B.L., Advocate, Opp:Cotton Mill, Renigunta Road, Tirupati. Cell: 98665 09592

శంకరన్‌కు నివాళి

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి) : తిరుపతి యూత్ హాస్టల్‌లో బుధవారం ప్రముఖ ఐఏఎస్ అధికారి ఎస్సార్ శంకరన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆర్పీఐ అధ్యక్షుడు ఐ.అంజయ్య, అధ్యాపకుడు ప్రసాదరావు, సాంఘిక సంక్షేమ శాఖ మాజీ డైరెక్టర్, రచయిత గోవిందు, బీసీ సంఘాల నేతలు అక్కినపల్లి లక్ష్మయ్య, జి.చంద్రశేఖర్, సాకం సుధాకర్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

ప్రథమ వర్ధంతి



మరుమల్లి లాంటి స్వచ్ఛమైన మనసుతో..
వెన్నెలలాంటి చల్లనైన మాటలతో,
మాటలకందని మమతానురాగాలతో
మాకు ప్రేమను పంచిన మా తండ్రిగారైన
కీ॥శే॥ శ్రీ ఆయిలం జయరాం గారు
మా నుండి దూరమై నేటికి ఏడాది
గడిచిననూ మీ జ్ఞాపకాలు మా మదిలో
సదా పదిలం. మీరు చూపిన
బాటలోనే ఎల్లప్పుడూ నడుస్తూ
మీ ఖ్యాతిని దశదిశలా వ్యాపించేలా
చూస్తామని తెలియజేస్తూ...
మీ పవిత్రాత్మకు శాంతి కలగాలని
భగవంతుని కోరుకుంటూ ....

కీ॥శే॥ శ్రీ ఆయిలం జయరాం గారు
రిటైర్డ్ అసిస్టెంట్ కమర్షియల్ ట్యాక్స్ ఆఫీసర్
జననం 01.12.1945
మరణం 23.10.2024

ఇట్లు
ఏ.నారాయణమూర్తి,
ఏ. రమేష్ బాబు,
మరియు కుటుంబసభ్యులు



మొరవ పారుతున్న చెన్నాయిగుంట చెరువు

వెంటాడుతున్న వాన వెతలు



జల దిగ్బంధంలో తిరుచానూరు గ్రామపంచాయతీ కార్యాలయం- వసుంధరనగర్-తుమ్మలగుంట స్పందన టవర్స్ మార్గంలో వర్షపునీరు

తిరుచానూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భారీ వర్షానికి బుధవారం తిరుచానూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలోకి వరద నీరు చొచ్చుకెళ్లింది. కార్యాలయం నుంచి వసుంధరనగర్ వరకు భారీ ఎత్తున వర్షపునీరు చేరడంతో ఆ మార్గం స్తంభించింది. యోగిమల్లవరంలో పలు ప్రాంతాలు జలమయం అయ్యాయి. కలెక్టరేట్ సమీపంలోని షికారీకాలనీలో వరద ప్రభావంతో స్థానికులు ఇబ్బందులుపడ్డారు. పంచాయతీ అధికారులు జేసీబీ సాయంతో వరదనీరు మళ్లించారు. దామినేడు, లక్ష్మీనగర్‌కాలనీ, తారాకరామ కాలనీలలో డ్రైనేజీ కాలువలు పొంగిపొర్లాయి. మార్కెట్‌యార్డు నుంచి తాజ్‌హోటల్ వైపు మార్గం వరదనీరు చేరడంతో స్థానికులు ఇబ్బందులుపడ్డారు. **తిరుపతి రూరల్:** భారీ వర్షానికి ఆర్సీపురానికి వెళ్లే మార్గం ఇబ్బందికరంగా తయారైంది. మధు బార్ అండ్ రెస్టారెంట్ ఎదురుగా రహదారిపై వర్షపు నీరునిల్వ చేరడంతో వాహనదారులు ఇబ్బందిపడ్డారు. తుమ్మలగుంట స్పందన టవర్స్‌కి వెళ్లే మార్గంలో వర్షపు నీరు నిలిచిపోయింది. వీఐపీ రహదారి మార్గం, వేదాంతపురం అగ్రహారం సర్కిల్, రామానుజపల్లె ప్రాథమిక పాఠశాలకు సమీపంలోనూ నీరు నిలిచిపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం కొంత తెరపివ్వడంతో రాకపోకలు సాగించారు. **ఖాకరాపేట:** మండలంలో చిన్న, పెద్ద చెరువులు సుమారు 184 వరకు ఉన్నాయి. వీటిలో వర్షాలకు గొట్టిగంటి చెరువు, పడమలమ్మ చెరువు, పేటచెరువు పెద్దచెరువులు. వీటిలో కొద్దిపాటి నీరు ఉంది. ఎద్దుల చెరువు, కొత్తపల్లె చెరువు, రెడ్డి చెరువు, బొమ్మైపల్లె చెరువు పూర్తిస్థాయిలో నిండి మొరవ పోతున్నాయి. కొత్తపల్లి చెరువు మొరవ నీరు వృథాగా కానుగుల వంకకు వెళుతున్నాయి. వాటిని వెళ్లకుండా అడ్డు వేస్తే ఎద్దుల చెరువుకు చేరుతాయి. ప్రస్తుతం ఎద్దుల చెరువు మొరవ నీరు కాలువ గూండా చిన్నగొట్టిగల్లు చెరువుకు వస్తోంది. **రామచంద్రాపురం:** సద్దేటి వంక ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాయలచెరువు ఐదు అడుగుల మేర నీటిమట్టం పెరిగింది. మండలంలోని 14 ఇరిగేషన్ చెరువుల్లోకి నీరుచేరుతోంది.చెరువులను తహసీల్దారు మధుసూదన్‌రావు, ఎంపీడీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఏఈ ఎతిరాజులు, ఎస్‌ఐ భక్తవత్సలం పరిశీలించారు. తిరుమలరెడ్డి, చిన్నబాబు, జనార్దన చౌదరి పాల్గొన్నారు.



కేబీఆర్ నగర్‌వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాని



కొట్టుకుపోయిన మంగళం-శెట్టిపల్లి ప్రత్యామ్నాయ మార్గం

నాని పరామర్శ

తిరుపతి అర్బన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తాజాగా వరద బారిన పడిన కేబీఆర్ నగర్‌లో ఎమ్మెల్యే పులివర్తినాని బుధవారం పర్యటించారు. స్థానికులు తమ సమస్యలను ఆయనకు వివరించారు. వారి సమస్యలపై ఆయన సానుకూలంగా స్పందించారు. విద్యానగర్, గంగాదేవి ఎస్టీకాలనీ ప్రాంతాల్లో కూడా పర్యటించారు. కాలనీలపై వరద రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వెంకటేశ్వర కాలనీలో వర్షపునీరు ఇళ్లలోకి చేరుతుండడం పరిశీలించారు. సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట అధికారులతోపాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఏపీ ఇంటర్ విద్య ఉద్యోగుల సంఘం కార్యదర్శిగా చంద్రమౌళి



జేఏసీ ఛైర్మన్ విద్యాసాగర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఇంటర్ విద్య ఉద్యోగుల సేవాసంఘం నాయకులు.

తిరుపతి(విద్య), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఏపీ ఇంటర్‌మీడియట్ విద్య ఉద్యోగుల సేవాసంఘం రాష్ట్ర కార్యదర్శిగా పూతలపట్టు ప్రభుత్వ జూనియర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చంద్రమౌళి ఎన్నికయ్యారు. ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అవ్వరు శ్రీనివాసులు ఈ మేరకు తెలిపారు. సంఘం తొలి కార్యవర్గ సమావేశం బుధవారం విజయవాడలోని ఎన్జీఓ హోంలో బుధవారం జరిగిందన్నారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఉమ్మడి జిల్లాకు చెందిన ఎం. అమానుల్లా, పి. గోపాలకృష్ణయ్య ఎంపికయ్యారన్నారు. శ్రీనివాసులుతోపాటు ప్రధాన కార్యదర్శి సీహెచ్‌బీ సుధాకర్ వారిని అభినందించారు. ఎన్నిక అనంతరం రాష్ట్ర అధ్యక్షులు అవ్వరు శ్రీనివాసులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి. హెచ్. బి. సుధాకర్ ఏపీ ఎన్జీవో అధ్యక్షులు, జేఏసీ ఛైర్మన్ ఎ. విద్యాసాగర్, ఎన్జీవో జనరల్ సెక్రటరీ రమణను కలిసిశారు.

ప్రజల ఆరోగ్య భద్రతపై చర్యలు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్య భద్రతపై ప్రత్యేక చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాంగ్రెస్ నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. పునరావాస కేంద్రాల ఏర్పాటుతో పాటు ఆహారం, వైద్యం వంటి వాటిని తక్షణమే అందించాలని విజ్ఞప్తి చేశారు.

బాలాజీ రిజర్వాయర్ నిర్మించాలి

తిరుపతి(జీవకోన), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): కపిలతీర్థం, మాలాడిగుండం వర్షపునీరు వృథా కాకుండా బాలాజీ రిజర్వాయర్‌ను నిర్మించాలని బీజేపీ నేత నవీన్‌కుమార్‌రెడ్డి కోరారు. దీనిపై సీఎం చంద్రబాబుకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు. 48 గంటలుగా కురుస్తున్న వర్షాల కారణంగా కపిలతీర్థం, మాలాడిగుండం నీరు వృథాగా చెరువుల్లోకి చేరుతున్నాయని, వాటిని భద్రపరుచుకుంటే తిరుపతిలో నీటి కొరతను తీర్చవచ్చునని పేర్కొన్నారు.

28న సాంస్కృతిక పోటీలు

తిరుపతి అర్బన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): ఈనెల 28వ తేదీన సాంస్కృతిక పోటీలు నిర్వహించనున్నట్లు సెట్విన్ సీఈవో పి.యశ్వంత్ ఒక ప్రకటనలో కోరారు. జానపద నృత్యాలు, గీతాలు, కవిత్వం, కథలు రాయడం, పెయింటింగ్ విభాగాలలో ఈ పోటీలు ఉంటాయని తెలిపారు. 15 నుంచి 25ఏళ్ల వయస్సు కలిగిన యువతీ యువకులు అర్హులని, మరిన్ని వివరాలకు 0877-2286921, 8341111687ను సంప్రదించాలని కోరారు.

నేడు డిస్కం సీఎండీని కలవనున్న ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీవీ

● ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో అవినీతిపై ఫిర్యాదు చేయనున్న వెంకటేశ్వరరావు

తిరుపతి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావు గురువారం ఉదయం సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ తరపున ఇతర ప్రతినిధులతో కలిసి తిరుపతిలో సదరన్ డిస్కం సీఎండీని కలవనున్నారు. రూ.40 వేల కోట్ల విలువైన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల కొనుగోలులో భారీ అవినీతి జరిగిందని, టెండర్లలో మోసాలు, అధిక ధరలు కోట్ చేయడం, టెక్నికల్ స్పెసిఫికేషన్ నిబంధనల ఉల్లంఘన వంటి అక్రమాలు చోటు చేసుకున్నాయని లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయనున్నారు. విచారణలో భాగంగా ఫోరెన్సిక్ ఆడిట్ జరపాలని, టెండర్ల వివరాలను బహిర్గతంచేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సీఎండీని కోరనున్నారు. ఆయన వెంట సెంటర్ ఫర్ లిబర్టీ సంస్థ ప్రతినిధులు నలమోతు చక్రవర్తి, డాక్టర్ బాబు సింగిరి నలగాంపల్లి సురేష్ తదితరులు వుంటారు.

లోతట్టు ప్రాంతాల పరిశీలన



ఎమ్మార్‌పల్లెలో పర్యటిస్తున్న సుగుణమ్మ

తిరుపతి, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి) : భారీ వర్షాల నేపథ్యంలో 19వ డివిజన్ ఎమ్మార్‌పల్లెలో నీరు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న ఏపీజీబీసీ ఛైర్మన్, మాజీ ఎమ్మెల్యే మన్నూరు సుగుణమ్మ బుధవారం అక్కడికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. మున్సిపల్ కమిషనర్‌తో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చినబాబు, మధుసూదన్, తరుణశ్రీ, గంగులయ్య, జనసేన నాయకులు బాలసుబ్రమణ్యం, వెంకట ముని రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌యాదవ్‌కు సత్కారం

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి) : తాతయ్యగుంట గంగమ్మ ఆలయ పాలకమండలి ఛైర్మన్ మహేష్‌యాదవ్ జన్మదినాన్ని పురస్కరించుకుని రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో బుధవారం సత్కరించారు. రంగస్థలి ఛైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, సభ్యులు సురేష్‌స్వామి, రాజశేఖర్‌రెడ్డి, సుబ్రహ్మణ్యంరెడ్డి, రవిశంకర్ యాదవ్, హరినాథ్ పాల్గొన్నారు.

అవగాహనతో రొమ్ము క్యాన్సర్ నివారణ

తిరుపతి(వైద్యం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉంటే నివారణ సాధ్యపడుతుందని స్విమ్స్ డైరెక్టర్ ఆర్వీకుమార్ అన్నారు. రొమ్ము క్యాన్సర్ అవగాహన మాసంలో భాగంగా బుధవారం స్విమ్స్‌లోని శ్రీపద్మావతి ఆస్పత్రిలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.

శ్రీవారి మెట్టు వ్యాపారుల ధర్నా



తిరుపతి(ఆటోనగర్),అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): శ్రీవారి మెట్టులోని చిరువ్యాపారులకు టీటీడీ యాజమాన్యం లైసెన్సులు మంజూరు చేయాలని సీఐటీయూ కార్యదర్శి ఎస్.జయచంద్ర, బాలసుబ్రమణ్యంలు డిమాండ్ చేశారు. వీరికి మద్దతుగా స్థానిక టీటీడీ పరిపాలన భవనం గేటు ఎదుట బుధవారం ధర్నా చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ చిరువ్యాపారుల సమస్యలపై పలుమార్లు అధికారులకు తెలిపినా స్పందించడంలేదన్నారు. లేని పక్షంలో పాలక మండలి సమావేశాన్ని అడ్డుకుంటామన్నారు. వేణుగోపాల్, ఆర్.లక్ష్మీ,బుజ్జి, చిట్టిబాబు, చిరంజీవి, యుగంధర్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నవంబరు రెండవ వారంలో అలిపిరి మండపం ఆధునికీకరణ

తిరుపతి(కల్చరల్) అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుపతి అర్బన్ అలిపిరి పాదాల మండపం వద్దనున్న రాతి మండపం పనులు నవంబరు రెండో వారంలో ప్రారంభం కానున్నాయి. 16వ శతాబ్దం నాటి ఈ మండపం శిథిలావస్థకు చేరుకోవడంపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు పురావస్తు శాఖ అధికారులకు సమాచారమిచ్చారు. పురావస్తు శాఖ డైరెక్టర్ మునిరత్నంరెడ్డి వచ్చి పరిశీలించారు. పురావస్తు శాఖ అనుమతులు కూడా రావడంతో దాతల సాయం రూ.4 కోట్లతో పుణేకు చెందిన లార్డ్ వెంకటేశ్వర చారిటబుల్ అండ్ రిలీజియస్ ట్రస్టు ద్వారా పనులు ప్రారంభించనున్నారు. ప్రస్తుతం మండపం ఉన్న ప్రదేశంలోనే యధావిధిగా నిర్మాణ పనులు చేయనున్నారు. ఆ మేరకు వీడియో, ఫొటోల చిత్రీకరణ చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME

I, PUROHIT VIJAYA RAJ GIRIDHAR LAL (Old Name) S/o PUROHIT VIJAYARAJ, residing at D .No . 11-502 ,Church Street, Chittoor Town and District ,A P 517001 hereby declare that I have changed my name as VIJAYARAJ GIRIDHARILAL (New Name) for all future purposes.
AJT - 4694

CHANGE OF NAME

I, PACHIPULUSU SUREKA W/o PACHIPULUSU SOMASEKHAR (Old Name), R/at DNo.11-162, Sipay Street, MADANAPALLE-517325, ANNAMAYYA DIST, AP. I have changed my name to PACHIPULUSU SUREKHA (New Name).
AJT - 1742

CHANGE OF SURNAME

I, MORTA CHANDINI (Old Name) W/o MOHAMMED NISAR AHAMED R/o.Plot No:9, Ground Floor, Bank Colony, Pudipatla, TIRUPATI Dt. AP-517505 .I changed my Surname to MOHAMMED CHANDINI (New Name) W/o MOHAMMED NISAR AHAMED. Herceforth I will be krown as MOHAMMED CHANDINI (New Name).
AJT - 1743

WANTED

తిరుపతి , చెర్లోపల్లి, రేణిగుంటలో సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్ కీపింగ్ లేడీస్ నార్త్ ఇండియన్స్ వర్కర్స్ కావలెను. సంప్ర.: 9492741481, 96426 21438
AJT - 1730

TOLET

Two Bed Room Flat With Car parking Facility Available Adress 19-9-61,B1,Old Tiruchanoor Road, OPP Electrical DE Office,Jayalakshmi Colony, Tirupati Con: 8074282118
AJT -1733

RENT / LEASE

For Rent / Lease – Fully Furnished Building in Tirupati Available: A 3-floor independent building, each floor a 2BHK luxury unit with AC, modern interiors, and premium furnishings. Ideal for Airbnb, homestay, or family use. Location: Mulasthanna Yellamma Temple Road, Opp. Subash Nagar, Near Leelamahal Circle, Korlagunta, Tirupati – 517501. Contact: +1 9492067830
AJT - X

బంగారం కొనబడును

మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, పిక్కింగ్ చేయబడును.(రిటైర్డ్ పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246955

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

వర్షానికి పంట నష్టం లేకుండా చర్యలు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ప్రస్తుతం కురుస్తున్న వర్షానికి పంటలు నష్టపోకుండా రైతులకు తిరుపతి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రం (ఆర్‌ఏఆర్‌ఎస్) శాస్త్రవేత్తలు సూచనలు చేశారు. కోత దశలో ఉన్న వేరుశనగ పంటలో నీరు నిల్వ ఉండకుండా వెలుపలకు పంపాలని తెలిపారు. వర్షం తగ్గాక, ఆకుమచ్చ, తుప్పు తెగులు రాకుండా టెబుకోనజోల్ ఎకరాకు 200 మి.లీ. పిచికారీ చేయాలన్నారు. పూత దశలోని కంది పంటకు ఎండు తెగులు సోకకుండా ట్రైకోడర్మా విరిడి ఎకరాకు 10 గ్రాములు నీటితో కలిపి మొక్క మొదళ్ల తడిచేలా పోయాలని సూచించారు. వరిలో గింజలు మొలకెత్తకుండా లీటరు నీటికి 20 గ్రాములు ఉప్పు కలిపి పిచికారీ చేయాలని తెలిపారు. పండ్ల తోటల్లో దెబ్బతిన్న కొమ్మలను తొలగించాలని సూచించారు.

పోటీ ప్రపంచానికి అనుగుణంగా సిలబస్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): పోటీ ప్రపంచంలో విద్యార్థులు రాణించడానికి వీలుగా ఇంజినీరింగ్ సిలబస్‌ను రూపొందించనున్నట్టు ఎస్వీయూ వీసీ నరసింగరావు పేర్కొన్నారు. ఇంజినీరింగ్ కాలేజీ ప్రగతిపై అధికారులతో బుధవారం ఆయన సమీక్షించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్, క్వాంటం టెక్నాలజీ, హైడ్రోజన్ మొబిలిటీ, సెమీ కండక్టర్ డిజైన్, పునరుత్పాదక ఇంధన వనరులు వంటి అంశాలపై కోర్సులను నిర్వహించాలన్నారు. నాణ్యమైన బోధనతో పాటు ప్లేస్‌మెంట్స్ కల్పిం చేలా చూడాలని వీసీ సూచించారు.

కార్తీక మాసోత్సవాలకు అంకురార్పణ



పంచమూర్తులకు సర్వాభిషేకాలు

తిరుపతి(కల్చరల్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి) : స్థానిక కపిలేశ్వరాలయంలో బుధవారం కార్తీక మాసోత్సవాలకు అంకురార్పణ చేశారు. కలశ స్థాపన చేసి ప్రత్యేక పూజలు చేశారు. పంచమూర్తులకు పాలు, పెరుగు, తేనె, చందనం, విభూది వంటి సుగంధ ద్రవ్యాలతో సర్వాభిషేకాలు చేశారు. పుష్పాలతో అలంకరించి కర్పూర హారతులు సమర్పించారు. సాయంత్రం గణపతి పూజ, పుణ్యాహవచనం, వాస్తుపూజ, పర్యగ్నికరణం, మృత్సంగ్రహణం, అగ్నిప్రతిష్ఠ చేసి, గణపతి హోమ పూజలు నిర్వహించారు. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని నవంబరు 20వ తేదీ వరకు ఆలయంలో హోమాలు, పూజలు జరుగుతాయి. శివపార్వతులు, వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి కల్యాణం నిర్వహించనున్నారు.

దహనక్రియలు



జననం: 01.06.1937
శ్రీ కె.సి.నారాయణప్ప గారు
Retd. ADA Agri. Department , Tirupati
మరణం: 22.10.2025

మంచి మనసుకు ప్రతిరూపం... మమతానురాగాల మణిదీపం... మరువలేని నీ రూపం... మాటకందని మంచితనంతో మా అందరి హృదయాలలో చెరగని ముద్ర వేసుకుని.. మా ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన మా ఇంటి దైవం శ్రీ కె.సి.నారాయణప్ప గారు తేది: 22.10.2025 బుధవారం ఉ.9.30గం॥లకు స్వర్గస్తులైనారు.

దహనక్రియలు : తేది: 23.10.2025న గురువారం ఉ.11.30గం॥లకు తిరుపతి, గాయత్రి నగర్‌లోని మా స్వగృహం నుండి అంతిమయాత్రగా బయలుదేరి 12.గం॥లకు తుమ్మలగుంటలోని వైకుంఠధామం నందు దహనక్రియలు జరుగునని తెలియజేయడమైనది. శోకతప్త హృదయాలతో...

భార్య : కె.ఆర్.కుమారి

కుమారులు - కోడళ్ళు :
కె.సతీష్ - పి.విజయలక్ష్మి,USA
డా॥ కె.రితేష్ - ఎం.చంద్ర చైతన్య, TPT

కుమార్తెలు - అల్లుళ్ళు :
డా॥ కె.పద్మజ - డా॥ కె.జయచంద్ర, TPT
కె.శైలజ - జి.శేఖర్, TPT

మనుమరాండ్రు : కె.నిత్య USA, కె.నేహ USA
మనుమలు : కె.విష్ణుతేజ & కె.హర్ష USA, కె.ఎం.కె.తేజ USA, జి.ప్రీతం సాయి, కె. శ్రీ విశాల్

పాఠకులకు ముఖ్యగమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి

తిరుపతి

తిరుపతిలో భారీ వర్షం
వీధులన్నీ జలమయం


వెస్ట్ చర్చి రైల్వే బ్రిడ్జి వద్ద రోడ్డుపై చేరిన వర్షపు నీరు

తిరుపతి అర్బన్, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో తిరుపతి నగరంలో భారీ వర్షం కురిసింది. వీధులన్నీ నదులను తలపించాయి. ప్రధాన కూడళ్లు, లోతట్టు ప్రాంతాలు, రహదారులు జలమయమయ్యాయి. మాలాడిగుండం, కపిలతీర్థం జలపాతాలు ఉధృతంగా ప్రవహించాయి. వెస్ట్‌చర్చ్, ఆర్సీపురం, డీఆర్‌మహల్ రైల్వే అండర్ బ్రిడ్జిలు పూర్తిగా మునిగిపోయాయి. సైడు కాలువల నుంచి నీరు ఉబికి రావడంతో వైకుంఠపురం ఆర్చి, ఎమ్మార్‌పల్లె, లక్ష్మీపురం కూడళ్లు వరదను తలపించాయి. మంగళం, చెన్నాయిగుంట, అన్నా, శెట్టిపల్లె చెరువులు పూర్తిస్థాయిలో నిండిపోయి మొరవపారుతున్నాయి. చెన్నాయిగుంట చెరువుకు దిగువనున్న కేబీఆర్ నగర్‌ను నీరు చుట్టుముట్టాయి. టీడీపీ నేతలు నీరు ఇళ్లమీదకు వెళ్లకుండా యంత్రాల సాయంతో అడ్డుకట్టవేశారు. ఆహార పొట్లాలు పంపిణీ చేశారు. పాఠశాలలకు సెలవు ప్రకటించడంతో విద్యార్థులకు కొంతమేర ఊరట లభించింది.

ఇళ్లలోకి వర్షపు నీరు


ఇళ్ల మధ్యకు చేరిన నీటిని తోడుతున్న అశోక్‌నగర్ వాసులు

తిరుపతి(జీవకోన): నగరంలో బుధవారం కురిసిన భారీ వర్షానికి అశోక్‌నగర్ జలమయమైంది. ఇళ్లలోకి వర్షపునీరు చేరింది. ప్రధాన వీధి పూర్తిగా జలమయమైంది. మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్ స్థానిక జనసేన నేత దూది శివరాయల్‌తో కలిసి పరిస్థితిని పరిశీలించారు. పారిశుధ్య పనులు చేపట్టారు. 33వ డివిజన్ కార్పొరేటర్ దూది కుమారి స్థానికులతోమాట్లాడి వారికిధైర్యం చెప్పారు. ఎనిమిదో డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్‌వద్ద పెద్దకాలువ ఉధృతంగా ప్రవహించింది.

ఇండోనేషియా సదస్సుకు సంస్కృత వర్సిటీ లెక్చరర్

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): గ్లోబల్ సంస్కృత ఫోరం ఇండోనేషియాలో నిర్వహించిన సదస్సులో తిరుపతి సంస్కృత యూనివర్సిటీ అధ్యాపకుడు బాగేవాడిమఠ్ పాల్గొన్నారు. సమకాలీన విద్య వర్సెస్ ప్రాచీన భారతీయ విద్యా వ్యవస్థ తులనాత్మక విశ్లేషణ అంశంపై పరిశోధన పత్రాన్ని సమర్పించారు. ఆయన్ను నిర్వాహకులు సత్కరించారు. వర్సిటీ వీసీ కృష్ణమూర్తి అభినందించారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 51 మందికి జరిమానా

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుపతి లో మద్యం తాగి వాహనాలు నడిపిన 51 మందికి జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు కోర్టు న్యాయమూర్తి సంధ్యారాణి బుధవారం తీర్పునిచ్చారు. 10 రోజులుగా ట్రాఫిక్ పోలీసులు చేపట్టిన తనిఖీల్లో మద్యం తాగి వాహనాలు నడుపుతున్న వీరిపై కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరిచారు. ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున 51 మందికి రూ.5.10 లక్షలు జరిమానా విధించారు.

ఎస్‌ఆర్‌ఎంతో ఎస్వీయూ సంయుక్త పరిశోధనలు


వీసీ నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడితో నారాయణరావు

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ యూనివర్సిటీతో కలిసి సంయుక్త పరిశోధనలు చేపట్టేందుకు ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ ముందు కొచ్చింది. ఎస్వీయూ వీసీ నరసింగరావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడిని ఎస్‌ఆర్‌ఎం వర్సిటీ డైరెక్టర్ నారాయణరావు మర్యాద పూర్వకంగా బుధవారం కలిశారు. ఇరు వర్సిటీల్లో బోధన, పరిశోధనల్లో పరస్పరం సహకరించుకోవాలని నిర్ణయించారు. ప్రత్యేకించి క్వాంటం టెక్నాలజీ,హైడ్రోజన్ మొబలిటీలో ఉమ్మడి పరిశోధనలు చేయాలనినిర్ణయించారు.

వరద బాధిత ప్రాంతాల పరిశీలన


లోతట్టు ప్రాంతాల్లో పర్యటిస్తున్న డాక్టర్ కోడూరు బాలసుబ్రహ్మణ్యం

తిరుపతి (నేరవిభాగం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు తిరుపతి నగరంలో జలమయమైన ప్రాంతాలను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ కోడూరు బాల సుబ్రహ్మణ్యం బుధవారం పరిశీలించారు. టీడీపీ నేతలు పెరుమాల్ మధు, నందకుమార్, ఐఎస్ ఖాజాతో కలిసి ఎస్టీవీ నగర్, గాంధీపురం, కొరమేనుగుంట, శివజ్యోతినగర్, మాలాడిగుండం, కొర్లగుంట, లక్ష్మీపురం సర్కిల్, అబ్బన్నకాలనీల్లో పర్యటిస్తూ ప్రజల కష్టాలు తెలుసుకున్నారు.

మహేష్ యాదవ్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు


కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే ఆరణి, రవినాయుడు తదితరులు

తిరుపతి, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి) : తాతయ్యగుంట గంగమ్మ ఆలయాభివృద్ధికి ఛైర్మన్ మహేష్ యాదవ్ పక్కా ప్రణాళికతో ముందుకెళుతున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, శాప్ ఛైర్మన్ రవినాయుడు, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ పేర్కొన్నారు. మహేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. కూటమి నాయకులు హాజరయ్యారు. శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. తుడా మాజీ ఛైర్మన్ ఎస్వీ ప్రసాద్, టీటీడీ మాజీ డిప్యూటీ ఈవో చిన్నంగారి రమణ, కూటమి నేతలు పులుగోరు మురళీకృష్ణారెడ్డి, జేబీ శ్రీనివాస్, శ్రీహరి నాయుడు, కిరణ్ రాయల్, రాజారెడ్డి, వినోద్ రాయల్, ఆముదాల వెంకటేష్, పుష్పావతి యాదవ్, జేబీ రఘు, గెంజి సుధాకర్ రెడ్డి, మునిరామయ్య, నాగప్రతాప్, శరత్, సుబ్బు యాదవ్, ఓం ప్రకాష్, ఎస్వీఎం శ్రీధర్, యువరాజరెడ్డి, కేఎంకే లోకేశ్, రవితేజ నాయుడు, విశ్వనాథ్‌రెడ్డి, కార్పొరేటర్లు పొన్నాల చంద్ర, అన్న అనిత, గంగమ్మ ఆలయ సభ్యులు సుబ్రమణ్యం, ఆముదాల వరలక్ష్మి పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.





కొర్లగుంటలో చోరీ

తిరుపతి (నేరవిభాగం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): స్థానిక కొర్లగుంటలో చోరీ జరిగింది. ఈస్ట్ ఎస్ఐ రామాంజనేయులు వివరాల మేరకు.. కొర్లగుంటకు చెందిన దామోదరం భార్య సింధుతో కలసి ఆదివారం చిత్తూరులోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి వెళ్లారు. మూడు రోజులుగా ఇంటికి తాళాలు వేసి ఉన్న విషయం గమనించిన దొంగలు తాళాలు పగులకొట్టి బీరువాలో ఉన్న రెండు సవర్ల బంగారు నగలు, రెండు కిలోల వెండి వస్తువులు అపహరించుకెళ్లారు. బుధవారం ఉదయం వచ్చిన దామోదరం ఇంటి తాళాలు పగులకొట్టి ఉండటం గమనించి లోనికెళ్లి చూడగా నగలు కనిపించలేదు. ఈస్ట్ ఎస్ఐ రామాంజనేయులుకు ఫిర్యాదు చేశారు. ఆయన వచ్చి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.


నివాళి అర్పిస్తున్న శాప్ ఛైర్మన్ రవినాయుడు

రాఘవులు నాయుడికి నివాళి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎస్వీయూ ఎకనమిక్స్ రిటైర్డు ప్రొఫెసర్ రాఘవులు నాయుడు భౌతిక కాయానికి శాప్ ఛైర్మన్ రవినాయుడు నివాళి అర్పించారు. ఎస్వీయూ ఎన్‌ఎస్‌ఎస్ కో-ఆర్డినేటర్ పాకనాటి హరికృష్ణతో కలిసి ఆయన బుధవారం రాఘవులు నాయుడు భౌతిక కాయానికి పుష్పాంజలి ఘటించి, నివాళి అర్పించారు. ఎస్వీయూ రిజిస్ట్రార్ మాదాల భూపతి నాయుడు కూడా నివాళి అర్పించారు. యూనివర్సిటీ ప్రొఫెసర్‌గా రాఘవులు నాయుడు ఎంతో మంది విద్యార్థుల ఉన్నతి కోసం కృషి చేశారని కొనియాడారు.





వివాహం కాలేదని ఆత్మహత్య

● గరుడ వారధి నుంచి దూకిన మదురై యువకుడు


మృతిచెందిన రాజన్

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వివాహం కాలేదనే మనోవేదనతో బుధవారం ఉదయం తిరుపతిలోని గరుడ వారధిపై నుంచి దూకి మదురైకి చెందిన పాండియ రాజన్(31) ఆత్మహత్య చేసుకున్నాడు. అలిపిరి ఎస్‌ఐ లోకేష్‌బాబు తెలిపిన ప్రకారం.. రాజన్ తన కుటుంబ సభ్యులతో కలసి మంగళవారం శ్రీవారిని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో తిరుపతికి చేరుకున్న ఇతడు రైల్వేస్టేషన్‌లో కుటుంబ సభ్యులతో సరదాగా గడిపాడు. తాను బస్సులో వస్తానని చెప్పి వారిని పంపించాడు. అనంతరం కపిలతీర్థం సర్కిల్‌కు చేరుకుని గరుడ వారధిపై నుంచి నడుచుకుంటూ ప్రకాశం మున్సిపల్ పార్కు వద్దకు వచ్చి దూకేశాడు. తీవ్రగాయాలతో అక్కడికక్కడే మృతిచెందాడు. స్థానికులు 112కు సమాచారమిచ్చారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తిరుపతి రుయాకు తరలించి ఎస్‌ఐ కేసు నమోదు చేశారు. మృతుడి వద్ద ఉన్న మొబైల్ నంబరు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారమిచ్చారు. ఎన్ని సంబంధాలు చూసినా పెళ్లి కుదరడం లేదని కొన్ని రోజులుగా అతడు బాధపడుతున్నట్లు కుటుంబీకులు తెలిపారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు

తిరుమల, అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారిని బుధవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వారిలో.. గుజరాత్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సీహెచ్ మానేంద్రనాథ్ రాయ్, మాజీ మంత్రి ఆర్కే రోజా, నటి రవళి, ప్రభుత్వ సలహాదారుడు ఆర్పీ ఠాకూర్ ఉన్నారు.


జస్టిస్ మానవేంద్రనాథ్ రాయ్

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల వేంకటేశ్వరస్వామి దర్శనానికి 10 గంటల సమయం పడుతోంది. బుధవారం సాయంత్రం 5 గంటల వరకు ఉన్న సమాచారం మేరకు వైకుంఠం క్యూకాంప్లెక్స్2లో 31 కంపార్టుమెంట్లు, నారాయణగిరిలో ఒక షెడ్డులో సర్వదర్శన భక్తులు, వైకుంఠం క్యూకాంప్లెక్స్1లో 5 కంపార్టుమెంట్లలో టైంస్లాట్ భక్తులు వేచి ఉన్నారు.

సోమవారం హుండీ ఆదాయం: రూ.4.34 కోట్లు

మంగళవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 76,343

తలనీలాలు సమర్పించినవారు: 18,768





నారాయణవనం, పుత్తూరు మండలాల్లో కైలాసకోన, మూలకోన జలపాతాల జోరు


కోట: గూడలి వద్ద పరవళ్లు తొక్కుతున్న స్వర్ణముఖి

ముంచెత్తిన వాన

మండలం	వర్షపాతం (మిమీలలో)
శ్రీకాళహస్తి	184.6
తొట్టంబేడు	176.8
బీఎన్ కండ్రిగ	149.4
పెళ్ళకూరు	144.2
దొరవారిసత్రం	143.8
వడమాలపేట	141.8
సూళ్ళూరుపేట	135.6
ఏర్పేడు	132.8
వెంకటగిరి	126.6
డక్కిలి	124.2
బాలాయపల్లి	112.4
తిరుపతి రూరల్	108.8
గూడూరు	107.2
వరదయ్యపాలెం	103.2
రేణిగుంట	100.6
తిరుపతి అర్బన్	98.4
ఓజిలి	98.2
తడ	97.8
చిల్లకూరు	94.2
రామచంద్రాపురం	88.2
చంద్రగిరి	84.6
కేవీబీపురం	82.2
నాయుడుపేట	80.4
పాకాల	79
సత్యవేడు	78
ఎర్రావారిపాలెం	64
నారాయణవనం	60.4
చిట్టమూరు	58.8
పిచ్చాటూరు	56.6
పుత్తూరు	51.2
నాగలాపురం	48.6
వాకాడు	42.4
కోట	41.4
చిన్నగొట్టిగల్లు	31.6

గరిష్ఠ వర్షపాతం: శ్రీకాళహస్తిలో 18.4 సెంటీమీటర్లు, **కనిష్ఠం:** చిన్నగొట్టిగల్లులో 3.1 సెంమీ, **15 మండలాలు:** 10 సెంమీకుపైగా వర్షం, **జిల్లా సగటు వర్షపాతం:** 97.9 మిల్లీమీటర్లు

● వాగులు, వంకలు, జలపాతాల ఉధృతి

● పలు మార్గాల్లో రాకపోకలు బంద్

భారీ వర్షాలు జిల్లాను ముంచెత్తాయి. మంగళవారం లాగే బుధవారమూ వానలు కురిశాయి. దీంతో వాగులు, వంకలు, జలపాతాలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. నదుల్లోనూ ప్రవాహం మొదలైంది. పలు చోట్ల చెరువుల్లోకి నీరు చేరుతోంది. వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తుండడంతో పలు చోట్ల రోడ్లు, కల్వర్టులు దెబ్బతిన్నాయి. ఆయా మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. జిల్లావ్యాప్తంగా 19 మార్గాల్లో 44 ఆర్టీసీ బస్సు సర్వీసులు రద్దయ్యాయి. స్వర్ణముఖి ఉధృతి కారణంగా గుడిమల్లం ఆలయానికి వర్షాలు తగ్గేవరకూ రావద్దంటూ అధికారులు భక్తులను కోరారు. తిరుపతిలోని కపిలతీర్థం, నారాయణవనం మండలం కైలాసకోన, పుత్తూరు మండలం మూలకోన తదితర జలపాతాలు జోరుగా ప్రవహిస్తున్నాయి. పలుచోట్ల పంట పొలాలు నీటమునిగాయి. తూపిలిపాలెం సముద్రతీరం పరిశీలించిన రెవెన్యూ అధికారులు వేటకు వెళ్లొద్దంటూ మత్స్యకారులకు సూచించారు.

\- ఆంధ్రజ్యోతి న్యూస్‌నెట్‌వర్క్

ఈ దారిన రావొద్దు


గూడూరు: పంబలేరు చప్టాపై ఆగిన రాకపోకలు

●బాలాయపల్లి మండలం నిండలి వద్ద కైవల్యానది బ్రిడ్జిపైకి వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.

●చిల్లకూరు మండలం తిప్పగుంటపాలెం వద్ద ఉప్పుటేరు కాజ్‌వేపై ఉధృత ప్రవాహంతో వాహనాల రాకపోకలు ఆగాయి.

●గూడూరు పంబలేరు వంతెన వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరింది. వాహనాల రాకపోకలను ఆపేసి, పోలీసు కాపలా ఏర్పాటు చేశారు.

●రేణిగుంట మండలం కల్లూరు వంక ఉధృతితో రాకపోకలు ఆగాయి. అత్తూరు మార్గంలో వాగు పొంగడంతో పోలీసులు రాకపోకలు నిలిపేశారు. రేణిగుంట- అన్నాసామిపల్లె మార్గంలో వాగు ఉధృతి కారణంగా రాకపోకలు ఆపేశారు.

●ఏర్పేడు మండలం మోదుగులపాలెం- కొత్తవీరాపురం మార్గంలో స్వర్ణముఖి నది బ్రిడ్జిపైకి నీరు చేరడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. పోలీసు కాపలా ఉంటున్నారు.

●చావాలింగమనాయుడుపల్లి పంచాయతీలో పాముల కాలువ ఉధృతికి సంతవేలూరు- వరదయ్యపాలెం మార్గంలో వాహనాల రాకపోకలు స్తంభించాయి.

●కేవీబీపురం మండలం కోవనూరు వద్ద వాగు ప్రవాహం రోడ్డుపైకి రావడంతో శ్రీకాళహస్తి-పిచ్చాటూరు మార్గంలో రాకపోకలు నిలిచిపోయాయి.

●నాగలాపురం మండలం నందనం గ్రామానికి రాకపోకలు నిలిచాయి.

●వరదయ్యపాలెం మండలం గోవర్ధనపురం బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరగడంతో రాకపోకలు నిలిపివేసి పోలీసు కాపలా ఏర్పాటు చేశారు.

●తిరుపతి అర్బన్ మంగళం- శెట్టిపల్లె రోడ్డు కొట్టుకుపోవడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి.


ఏర్పేడు: మోదుగులపాలెం వద్ద స్వర్ణముఖి ఉధృత ప్రవాహం


వరదయ్యపాలెం: గోవర్ధనపురం వంతెనపై పోలీసు భద్రత


తిరుపతి: గొల్లవానిగుంటలో ఇంట్లోకి చేరిన వర్షపునీరు


సూళ్లూరుపేట: చెంగాళమ్మ ఆలయం వద్ద కాళంగి నది ఉధృత ప్రవాహం


రామచంద్రాపురం: రాయలచెరువుకు నీటికళ

రోడ్డెక్కిన ప్రవాహం

● చిల్లకూరు మండలం వరగలి క్రాస్ వద్ద రోడ్డుపైకి వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. ట్రాఫిక్ స్తంభించింది. ● సూళ్లూరుపేట- కోట పోలూరు మార్గంలో పుచ్చ కాలువ ఉధృతి పెరగడంతో రోడ్డుపైకి నీరు చేరింది. ● సూళ్లూరుపేట మండలం ఇలుపూరు- మంగళంపాడు రోడ్డులో దొండకాలువ పొంగి రోడ్డుపై ప్రవహిస్తోంది.

చిల్లకూరు: వరగలి క్రాస్‌రోడ్డు సమీపాన జాతీయ రహదారిపై ఆగిన వాహనాలు



వాగులు, వంకల ఉధృతి

● డక్కిలి మండలం వెలిగొండ కొండల్లో నుంచీ వచ్చే వాగులన్నీ ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువుల్లోకి నీరు చేరుతోంది. కొండేరు వాగు ఉధృతంగా పారుతోంది.

● వెంకటగిరి మండలంలో గుడ్డేరు వాగు, బాలాయపల్లెలో కైవల్యానది జోరుగా ప్రవహిస్తున్నాయి.

● ఏర్పేడు మండలం గుడిమల్లంలోని సీతకాలువ ఉధృతంగా ప్రవహిస్తోంది. నాయుడుపేట, కోట, శ్రీకాళహస్తి వద్ద స్వర్ణముఖి ప్రవహిస్తోంది.


బాలాయపల్లె: నిండలి వద్ద కైవల్యా నది ప్రవాహం

చెరువును తలపిస్తూ..

● రేణిగుంట మండలం అడుసుపాలెం జగనన్న కాలనీ నీట మునిగి చెరువును తలపిస్తోంది. పలు ఇళ్లల్లోకి వర్షపు నీరు చేరింది. జీపాలెం పంచాయతీ పద్మానగర్ లే అవుట్ నీట మునిగింది. పాంచాలినగర్, భగత్ సింగ్, నేతాజీ కాలనీల్లో ఇళ్లలోకి వర్షపు నీరు చేరింది.

● ఏర్పేడు మండలం ఇసుక తాగేలి పంచాయతీ కార్యాలయంలోకి వర్షపు నీరు చేరడంతో బ్లీచింగ్ పౌడర్, సున్నం బస్తాలు నీటిపాలయ్యాయి. ప్రాథమిక పాఠశాలలోకీ నీళ్లు చేరాయి.

● తిరుచానూరు పంచాయతీ కార్యాలయం వద్దా నీళ్లు చేరాయి.

దెబ్బతిన్న రోడ్లు, చెరువు కట్టలు

● రేణిగుంట మండలం తూకివాకం రైల్వే వంతెన వద్ద నిర్మాణంలోని రోడ్డు వర్షాలకు దెబ్బతింది. రైలింగ్‌తో పాటు మట్టి కూడా దిగువకు జారిపోతోంది.

● ఏర్పేడు మండలం జంగాలపల్లి చెరువుకు నీటి ఉధృతితో రింగ్ బండ్ కొట్టుకుపోయింది. నీళ్లు వృథాగా పోతున్నాయి.

● కేవీబీపురం మండలంలో కాళంగి నది ఉధృతికి పూడి గ్రామాలకు వెళ్ళే మట్టి రోడ్డు కొట్టుకుపోయింది.

సందర్శకులూ ఇటు రావొద్దు

పుత్తూరు మండలం మూలకోన జలపాతం ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఎకో టూరిజం చెక్‌పోస్టు మూసివేసి సందర్శకుల రాకపోకలు నిలిపేశారు.

నీటమునిగిన అండర్ బ్రిడ్జిలు

తిరుపతిలో వెస్ట్ చర్చి వద్ద, ఈస్ట్ పోలీస్ స్టేషన్‌ల వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలు నీట మునిగాయి. నగరంలోని గొల్లవానిగుంట, సుభాష్ నగర్, అశోక్ నగర్, లీలామహల్ కూడలి, మహిళా వర్సిటీ కూడలి, వైకుంఠపురం కూడలి, ఎమ్మార్‌పల్లి సర్కిల్ తదితర ప్రాంతాలు జలమయమయ్యాయి.

17 పశువుల మృతి.. దెబ్బతిన్న పంటలు

శ్రీకాళహస్తిలో ఒక పక్కా ఇల్లు కూలగా, మరొకటి పాక్షికంగా దెబ్బతింది. బీఎన్ కండ్రిగలో నాలుగు గుడిసెలు కూలిపోయాయి. ఓజిలి మండలంలో రెండు గేదెలు, బీఎన్ కండ్రిగలో 15 గొర్రెలు మృత్యువాత పడ్డాయి. తొట్టంబేడు మండలంలో రెండు ఎకరాల్లో కాకర పంట దెబ్బతినగా నష్టం రూ.60 వేలుగా అంచనా వేశారు.


వరదయ్యపాళెం: అంబూరు వద్ద నీట మునిగిన వరిపంట





చెరువులా లక్ష్మీపురం సర్కిల్

తిరుపతిలోని డీఆర్‌మహల్ వద్ద వర్షపునీటితో రైల్వే అండర్ బ్రిడ్జి నిండటంతో బ్యారికేడ్లు పెట్టిన అధికారులు

కల్యాణి డ్యామ్‌కు జలకళ

చంద్రగిరి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): చంద్రగిరి మండలం ఎ.రంగంపేట సమీపంలోని కల్యాణి డ్యామ్‌లో నీటిమట్టం రెండు రోజుల ముందు 836 అడుగులు ఉండగా.. బుధవారం రాత్రికి 851 అడుగులకు చేరింది. రాగిమానుకోన, అనుమకోన, అబ్బాలమేరు, చీకుమానుకోన, గుండాలపెంట వాగుల నుంచి వరద నీరు ఎక్కువగా వస్తోంది. మరోవైపు స్వర్ణముఖి నదీ ప్రవాహంతో రవణప్పగారిపల్లె వద్ద వంతెనపై రాకపోకలు నిలిచిపోయాయి. ఇక, రేణిగుంట మండలంలోని మల్లిమడుగు రిజర్వాయర్ పూర్తిగా నిండగా.. అరణియార్, కాళంగి రిజర్వాయర్లలోకి నీరు చేరుతోంది. ● వాకాడు మండలంలో స్వర్ణముఖి బ్యారేజీకి ఎగువ నుంచి మూడు వేల క్యూసెక్కులు వస్తుండగా.. 2500 క్యూసెక్కుల నీటిని కిందకు వదులుతున్నారు. మరో 500 క్యూసెక్కుల నీటిని చెరువులకు విడిచిపెడుతున్నారు.


కల్యాణి డ్యామ్‌లో పెరుగుతున్న నీరు

19 మార్గాల్లో బస్సులకు అంతరాయం

తిరుపతి(ఆర్టీసీ), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వర్ష ఉధృతి నేపథ్యంలో 19రూట్లలో బుధవారం 44 ఆర్టీసీ బస్సు సర్వీసులను నిలిపేశారు. కొన్ని డిపోలకు పరిమితం కాగా, మరికొన్నింటిని దారి మళ్లించారు. తిరుమల ఘాట్‌లో యథావిధిగా రాకపోకలు సాగించాయి. సీతమ్మకాలువ, కోవనూరుకాలువ, కలవూరు ఏటికాలువ, పున్నేపల్లి, గోవర్ధనపురం, పాపవినాశనం, తాటిమాకులకండ్రిగ, టన్నెల్లి, కురుగొండ, మనమాల, సీఎస్ పల్లి, ఆళత్తూరు, నెన్నూరు, చిన్నబిడికి, బలిరెడ్డిబ్రిడ్జి, కుమ్మరపాళెం, శ్రీనివాసపురం, ఇన్నతోట మార్గాల్లో బస్సు సర్వీసులు ఆగాయి.



రుయాలో రోగుల అవస్థలు

తిరుపతి(వైద్యం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో బుధవారం కురిసిన జోరు వర్షానికి రుయాస్పత్రిలోని పలు వార్డుల్లోకి నీరు చేరడంతో రోగులకు తిప్పలు తప్పలేదు. ఓపీకి, వార్డుల్లోకి, వైద్య పరీక్షలకు వెళ్లేందుకు వర్షంలోనూ తడుస్తూ వెళ్లాల్సి వచ్చింది. నడవలేని స్థితిలో ఉన్న రోగులను వర్షంలోనే వారి సహాయకులు వీల్‌చైర్లు, స్ట్రెచర్లపై తీసుకెళ్లాల్సి వచ్చింది. టీబీ వార్డులో శ్లాబు పైకప్పు నుంచి వర్షపు నీరు లీకవడంతో మందులు తడిచి పోయాయి.

తీరప్రాంతాలపై ప్రత్యేక దృష్టి

తిరుపతి(కలెక్టరేట్), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో తీరప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు ఇన్‌చార్జి జేసీ మౌర్య తెలిపారు. హోం మంత్రి అనిత బుధవారం నిర్వహించిన వర్చువల్ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. భారీ వర్షపాతం నమోదైన చోట్ల లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించడానికి చర్యలు తీసుకున్నామన్నారు. ఇప్పటికే రేణిగుంటలో కొందరిని తరలించామన్నారు. అనంతరం ఆమె అధికారులతో సమీక్షించారు. అప్రమత్తంగా ఉంటూ ప్రాణ, ఆస్తినష్టం జరగకుండా చూడాలని ఆదేశించారు. డీఆర్వో నరసింహులు, డీపీవో సుశీలాదేవి తదితరులు పాల్గొన్నారు.


సమీక్షలో ఇన్‌చార్జి జేసీ మౌర్య, డీఆర్వో

వరదల తీవ్రతపై డ్రోన్లతో నిఘా

● వర్ష ప్రభావిత ప్రాంతాల్లో ఎస్పీ పర్యటన

తిరుపతి(నేరవిభాగం), అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వరదల తీవ్రత, లోతట్టు ప్రాంతాల్లో వర్ష ప్రభావం ఎలా ఉందనేది తెలుసుకోవడానికి డ్రోన్లతో నిఘా ఉంచారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఎస్పీ సుబ్బరాయుడు ఆదేశించారు. జిల్లాలోని వర్ష ప్రభావిత ప్రాంతాలైన తిరుపతి, నాయుడుపేట, సూళ్ళూరుపేట తదితర ప్రాంతాల్లో బుధవారం ఎస్పీ పర్యటించారు. ఆయా సబ్ డివిజన్లలో పరిస్థితి సమీక్షిస్తూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బాధిత ప్రజలకు యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికీ సెలవులు లేవని స్పష్టంచేశారు. నదులు, వాగులు, వంకల వద్ద పికెట్లు ఏర్పాటు చేసి గస్తీ నిర్వహించాలన్నారు. అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎక్కడైనా శిథిల కట్టడాలుంటే తొలగించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112కు, పోలీసు వాట్సాప్ నెంబరు 80999 99970కు సమాచారం ఇవ్వాలని సూచించారు.


అధికారులతో కలసి పర్యటిస్తున్న ఎస్పీ

అల్పపీడనం వేళ అప్రమత్తంగా ఉండండి

● సదరన్ డిస్కం సీఎండీ శివశంకర్

తిరుపతి(ఆటోనగర్),అక్టోబరు22(ఆంధ్రజ్యోతి): అల్పపీడనం నేపథ్యంలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సదరన్ డిస్కం సీఎండీ ఎల్.శివశంకర్ ఆదేశించారు. తిరుపతినుంచి బుధవారం ఆయన అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడితే వెంటనే క్రమబద్ధీకరించకుంటే చర్యలు తతీసుకుంటామని హెచ్చరించారు. వినియోగదారులు తమ సమస్యలను టోల్ ఫ్రీ నంబర్లు 1912 లేదా 1800425155333లకు తెలియజేయాలన్నారు. సమావేశంలో సంస్థ డైరెక్టర్లు కె.గురవయ్య, పి.అయూబ్‌ఖాన్, కె.రామమోహన రావు, సీజీఎంలు పి.సురేంద్రనాయుడు, చక్రపాణి, ఎస్ఈలు పాల్గొన్నారు.


వీసీలో మాట్లాడుతున్న ఎల్.శివ శంకర్

పుత్తూరు వార్తలు

పొంగిపొర్లుతున్న వరవ కాలువలు

కల్లూరుకు స్తంభించిన రాకపోకలు



కల్లూరు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరవ కాలువ

వడమాలపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి):అల్పపీడన ప్రభావంతో మండలంలో వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కల్లూరు వద్ద నక్కలవాగు వరవ కాలువ ఉధ్రుతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. అధికారులు అప్రమత్తమై రోడ్డుకి ఇరువైపులా ముళ్లకంపలు వేశారు. వడమాలపేట నుంచి టీసీఅగ్రహారం మీదుగా కల్లూరుకు చేరుకోవాల్సి ఉంది. వడమాలపేట- పాదిరేడు కాజ్‌వే పొంగి పొర్లతోంది. పాదిరేడు, లక్ష్మమ్మకండ్రిగ, టీసీఅగ్రహారం గ్రామాలకు వెళ్లే ప్రజలు అవస్థలు పడ్డారు. గూళూరు చెరువు నిండు కుండలా ఉంది.

కొత్త చెరువు గండి పూడ్చివేత

కాలనీకి రోడ్డు ఏర్పాటు



వడమాలపేట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని లక్ష్మమ్మ కండ్రిగ కొత్త చెరువు గండిని అధికారులు పూడ్చివేశారు. తాహసీల్దార్ జరీనా, పంచాయతీరాజ్ అధికారులు దగ్గరుండి మంగళవారం రాత్రి 10 గంటలకు గండిని పూడ్పించారు. ఎక్స్‌కవేటర్‌తో చదును చేసి తాత్కాలికంగా రోడ్డు సౌకర్యం కల్పించారు. సుమారు 30 కుటుంబాలు ఉన్న ఎస్టీ కాలనీ వాసులకు రాకపోకలకు వీలు కల్పించారు.

మోస్తరు వర్షం

పుత్తూరు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలో బుధవారం చిరుజల్లులు కురిశాయి. మంగళవారం రాత్రి పడిన వర్షంతో 51.2 మి.మీ వర్షపాతం నమోదైనట్టు సంబంధిత అధికారులు తెలిపారు. మండలంలోని 34 చెరువులు పాతిక భాగం కూడా నిండలేదని ఇరిగేషన్ అధికారులు తెలిపారు. మూలకోన వద్ద జలపాలం ఉధ్రుతంగా ఉండడంతో ముందస్తు జాగ్రత్తల్లో భాగంగా ఎకో టూరిజం చెక్‌పోస్టును మూసివేశారు.

అండర్ బ్రిడ్జిలో వర్షపు నీరు

● పలు గ్రామాలకు రాకపోకలు బంద్



పుత్తూరు టౌన్, అక్టోబర్ 22(ఆంధ్రజ్యోతి): గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి పుత్తూరు మండలంలోని తడుకు, శిరుగురాజపాళెం గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన రైల్వే అండర్ బ్రిడ్జిలో నీరు చేరడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తిరుపతి రోడ్డు నుంచి తడుకు, ఎగవగూళూరు, పొట్టిగుట్టలు, శిరుగురాజపాళెం తదితర గ్రామాలకు పుత్తూరు పట్టణానికి రాకపోకలు నిలిచిపోయాయి. అయితే వర్షం నీటిని మెటార్ల ద్వారా బయటకు పంపాల్సిన రైల్వే సిబ్బంది పలు మార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అత్యవసర సమయంలో స్పందించకపోవడంపై గ్రామస్తులు మండిపడుతున్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టాలి

పుత్తూరు అర్బన్, అక్టోబర్ 22(ఆంధ్రజ్యోతి): ప్లాస్టిక్ వాడకాన్ని అరికట్టడానికి ప్రజలు, వ్యాపారులు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ మంజునాథ గౌడ తెలిపారు. బుధవారం సిబ్బందితో కలిసి పట్టణంలోని పలు దుకాణాల్లో ప్లాస్టిక్‌పై తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని శరవణ భవన్, అలీబాబా హోటల్, లియో రెస్టారెంట్ వంటి పలు హోటల్స్ నందు తనిఖీలు నిర్వహించి ప్లాస్టిక్ కవర్లు ఉండడంతో జరిమానా విధించినట్టు తెలిపారు. మరోసారి పట్టుబడితే ట్రేడ్ లైసెన్స్ రద్దు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మా భూమిపై దౌర్జనం చేస్తున్నారు

బుచ్చినాయుడుకండ్రిగ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): తమ భూమిని ఆక్రమించుకునేందుకు దౌర్జన్యం చేస్తున్నారని పల్లమాలకు చెందిన గోవిందమ్మ కుమారుడు రవీంద్రబాబు చెప్పారు. పల్లమాల సర్వే నెం.79-3లో ఐదెకరాల భూమిని 1969లో ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. తమ అధీనంలో ఉన్న భూమిని 2020లో వైసీపీ హయాంలో శ్రీకాళహస్తి రాజీవ్‌నగర్ కాలనీకి చెందిన అనుసూయమ్మ పేరున అప్పటి తహసీల్దార్ గణేష్ ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేయించారని తెలిపారు. దీనిపై తాము హైకోర్టును ఆశ్రయించగా తమకు అనుకూలంగా తీర్పు వెలువడిందన్నారు. ఈమేరకు తహసీల్దార్ శ్రీదేవి ఆన్‌లైన్‌లో తమ పేర్లు నమోదు చేశారని తెలిపారు. దీనిపై అయితే అనసూయమ్మ కుమారుడు పాండురంగయ్య తమను బెదిరిస్తున్నారని, పోలీసులు రక్షణ కల్పించాలని కోరుతున్నారు.

కార్తీక మాస పూజలు ప్రారంభం



ఏర్పేడు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): శివయ్య ఆలయాల్లో బుధవారం నుంచి కార్తీక మాసం ప్రత్యేక పూజలుచేసి ప్రారంభించారు. గుడిమల్లం పరశురామేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి అమ్మవార్లకు అభిషేకాలు నిర్వహించి కార్తీక దీపం వెలిగించారు.



వీడని వాన

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంకలు

వంతెనలు, చప్టాలపై రాకపోకల నిలిపివేత



దొరవారిసత్రం: తనియాలి వద్ద కాళంగి వంతెనపై వరద నీరు



ఓజిలి: చెరువులా మారిన పంట పొలాలు

సూళ్లూరుపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో బుధవారం కూడా జోరువాన కురిసింది. సూళ్లూరు పేట పట్టణంలో వేకుజామున నుంచి భారీ వర్షం కురడంతో రోడ్లన్నీ జల మయం అయ్యాయి. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయాన్ని వర్షపు నీరు చుట్టిముట్టింది. జీఎన్‌టీ రోడ్డు, శ్రీహరికోట రోడ్డు, సాయినగర్ ప్రధాన రోడ్లన్నీ జలమయంగా మారాయి, తహసీల్దారు, ఎంపీడీవో కార్యాలయాల ఆవరణలో వర్షపునీరు నిలబడి మడుగును తలపిస్తున్నాయి. ఇలుపూరు - మంగళం పాడు మధ్యలో ఉన్న డొండకాలువ నీరు రోడ్డుకు పైకి చేరింది. సూళ్లూరు పేట - కోటపోలూరు రోడ్డుపై పుచ్చాకాలువ పొంగి ప్రవహిస్తోంది. చిన్న ఉల్పాపడవ - మన్నెముత్తేరి మధ్యలో ఉన్న పుచ్చాకాలువ వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిపివేశారు. వీడని వర్షంతో కాళంగి నదికి భారీగా వరదనీరు చేరి ఉధృతంగా ప్రవహిస్తోంది. అలాగే నెర్రికాలువ, పుచ్చాకాలువ, పాముల కాలువలు పొంగి ప్రవహిస్తున్నాయి. పట్టణంలో డ్రైనేజీ కాలువలు సరిగ్గా లేకపోవడంతో వర్షపునీరంతా రోడ్లపై పారుతుండంతో ప్రజలతో పాటు వాహన చోదకులకు ఇబ్బందులు తప్పలేదు.

దొరవారిసత్రం: మండలంలో మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న వరద నీటితో కాళంగి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. కాళంగి ప్రవాహంతో తనియాలి వంతెన నీట మునిగింది. దీంతో తనియాలి, బుదూరు, మంగా నెల్లూరు, ఆర్మేనికండ్రిగ తదితర గ్రామాలకు రాకపోకలు ఆగిపోయాయి. అలాగే కాళంగి పరివాహక ప్రాంతంలోని కుప్పారెడ్డిపాళెం సమీపంలో వెదురుపట్టు రోడ్డులో ఉన్న పాలకాలువ వంతెనపై కూడా వరద ప్రవహిస్తోంది.

కోట: భారీ వర్షాలతో కోట మండలంలో నదులు, కాలువలకు జలకళ వచ్చింది. సముద్రంలో అలల ఉధృతి పెరగడంతో అధికారులు రెడ్అలర్ట్ ప్రకటించారు. మత్స్యకారులు బుధవారం కూడా చేపల వేటకు వెళ్లలేదు. గూడలి వద్ద ఉన్న స్వర్ణముఖి నదిలోకి నాయుడుపేట, శ్రీకాళహస్తి ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు చేరడంతో వాకాడు బ్యారేజి, చల్లకాలువ పరవళ్లు తొక్కాయి. అదేవిధంగా గోవిందపల్లి పాళెం, శ్రీనివాసనత్రం గ్రామాల సమీపంలో సముద్రం కల్లోలభరితంగా మారింది. సముద్రం 20 మీటర్లు ముందుకు రావడంతో మత్స్యకారులు చేపల వేట నిలిపివేశారు. తహసీల్దార్ జయజయరావు, సర్వేయర్ గోపిరెడ్డి, ఆర్ఐ ప్రసాద్, ఎస్ఐ పవన్‌కుమార్ మత్స్యకార గ్రామాలను సందర్శించి స్థానికులను అప్రమత్తం చేశారు. సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేశారు. పలు గ్రామాల్లో నారు మడులు నీట మునిగాయి.

పెళ్లకూరు: భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ హరికృష్ణ సూచించారు. బుధవారం కప్పగుంటకండ్రిగ కాజ్‌వే వద్ద స్వర్ణముఖి నదీ ప్రవాహాన్ని ఎస్ఐ నాగరాజుతో కలిసి పరిశీలించారు. ప్రస్తుతానికి వరద ఉధృతి తక్కువగా ఉన్నప్పటికీ ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. ముఖ్యంగా పొలం పనులకు వెళ్లే రైతులు విద్యుత్ మోటార్ల వద్ద అప్రమత్తంగా ఉండాలన్నారు.

నాయుడుపేట: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో స్వర్ణముఖినది ఉధృతంగా ప్రవహిస్తోంది. అలాగే నాయుడుపేట అయ్యప్పరెడ్డిపాళెం సమీపంలోని మామిడికాలువ జలకళ సంతరించుకుంది.

ఓజిలి: మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కాలువలు, దొరువులు, కుంటలు నిండి పారుతున్నాయి. మానమాల - కొండవల్లిపాడు, మానమాల - చిలమత్తూరు, పున్నేపల్లి - సగుటూరు, వెంకటరెడ్డిపాళెం - ఆచార్లపార్లపల్లి గ్రామాలకు రాకపోకలు నిలిపివేశారు. పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. తెలుగుగంగ బ్రాంచి కాలువల వర్షపు నీటితో నిండి ప్రవహిస్తున్నాయి.

గూడూరు: పట్టణంలో మోస్తరు వర్షం కురిసింది. పైప్రాంతాల్లో నుంచి వరదనీరు రావడంతో పంబలేరు వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. పంబలేరు చప్టాపైకి వరదనీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలను ఆపే శారు. పట్టణంలో అంబేద్కర్ నగర్ సమీపంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద మోకాలు లోతులో నీరు నిల్వచేరడంతో వాహనదారులు, పాద చారులు అవస్థలు పడ్డారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, రూరల్ ఎస్ఐ తిరుపతయ్య రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు.

చిల్లకూరు: మండలంలోని తిప్పగుంటపాళెం ఉప్పుటేరు చప్టాపైకి వరదనీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలను నిలిపివేశారు. వరగలి క్రాస్‌రోడ్డు సమీపంలోని జాతీయ రహదారిపైకి వర్షపునీరు పారుతుండ డంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రెండు కిలోమీటర్ల పొడవునా వాహనాలు ఆగిపోవడంతో ఎస్ఐ సురేష్‌బాబు, సిబ్బంది ట్రాఫిక్‌ను నియంత్రించారు. కృష్ణాపురం గిరిజన కాలనీలోని నివాస గృహాల్లోకి వర్షపునీరు స్థానికులు అవస్థలు పడ్డారు. తహసీల్దారు కార్యాలయం సమీపంలో ఉన్న పలు నివాసగృహాల సమీపంలో వర్షనీరు నిల్వచేరడంతో తహసీల్దారు శ్రీనివాసులు, టీడీపీ సీనియర్ నాయకులు తానంకి నానాజీ వర్షపునీటిని తొలగించారు.

బాలాయపల్లి: మండలంలో మూడూ రోజులుగా కురుస్తున్న వర్షాలకు వాగులు, కాలువలు ఉప్పొంగాయి. కైవల్యానది ఉధృతంగా ప్రవహిస్తోంది. నిండలి వద్ద బ్రిడ్జిపై నీరు పారుతుండడంతో బాలాయపల్లి మండలంలోని వాక్యం, నిండలి, డక్కిలి మండలంలోని దగ్గవోలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. గొట్టికాడు వద్ద ఉన్న కాలువ ఉప్పొంగడంతో చప్టా పై నీటి ఉధృతి పెరిగి వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. తహసీల్దార్ విజయలక్ష్మి నిండలి వద్ద కైవల్యానది ఉధృతిని పరిశీలించారు.



సూళ్లూరుపేట: శ్రీహరికోట మార్గంలో గురుకుల పాఠశాల వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపునీరు



గూడూరు: అంబేద్కర్‌నగర్ రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద వర్షపునీరు

ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని వీఆర్వోలను ఆదేశించారు.

వెంకటగిరి టౌన్: వెలుగొండ అడవుల్లో నుంచి వచ్చే వర్షపు నీటితో పట్టణంలోని కైవల్యానది ఉధృతంగా ప్రవహిస్తోంది. మరో రెండు రోజులు వర్షాలు కురవనున్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు.

డక్కిలి: మండలంలో రెండు రోజులుగా భారీ వర్షం కురవడంతో జనజీవనం స్తంభించింది. మండలంలోని నరసనాయుడుపల్లిలో డ్రైనేజీ కాలువలు పూడిపోవడంతో వరదనీరు రోడ్డుపై ప్రవహిస్తూ ఇళ్లల్లోకి చేరడంతో ఎక్స్‌కవేటర్ సాయంతో వరవ కాలువకు మళ్లించారు. వెలుగొండ కొండల్లో నుంచి వస్తున్న వర్షపునీటితో చెరువులు నిండుతున్నాయి. తహసీల్దార్ శ్రీనివాసులు పలు గ్రామాలను సందర్శించి పరిస్థితిని తెలుసుకున్నారు.

చిట్టమూరు: నాయుడుపేట - మల్లాం మార్గంలోని తాగేటమ్మగుడి వద్ద ఉన్న రొయ్యల కాలువ వంతెనపై వరద నీటి ప్రవాహం పెరగడంతో తహసీల్దార్ నరేష్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎస్ఐ చిన్న బల రామయ్య పరిశీలించారు. వంతెనపై బారికేడ్లు ఏర్పాటు చేసి రాకపోలు నిలిపివేశారు. రొయ్యల కాలువ పరివాహక ప్రాంతాలను పరిశీలించి సహాయక చర్యలు చేట్టారు.

వాకాడు: అల్పపీడన ప్రభావంతో తూపిలిపాళెం సముద్రతీరంలో అలలు ఎగిసిపడుతున్నాయి. 10 మీటర్ల మేర సముద్రం చొచ్చుకు రావడంతో మత్స్యకారులు భయాందోళనలకు గురవుతున్నారు. తహసీల్దారు సయ్యద్ ఇక్బాల్ సిబ్బందితో కలిసి తీరంలో పర్యటించారు. గంటకు సుమారు 70 మీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉండటంతో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని సూచించారు. స్వర్ణముఖినదిలోకి 7వేల క్యూసెక్కుల వరదనీరు రానుండడంతో గురువారం గేట్లను ఎత్తి దిగువకు నీటిని వదలనున్నట్లు ఇరిగేషన్ ఏఈ శ్రీనివాసరావు తెలిపారు.







వెంకటగిరి టౌన్: ఉధృతంగా ప్రవహిస్తున్న కైవల్యానది - కోట: స్వర్ణముఖి కలుజు పొంగి చల్లకాలువలోకి ప్రవహిస్తున్న వరదనీరు - చిల్లకూరు: తిప్పగుంటపాళెం చప్టాపై వరదనీటి ప్రవాహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ గీతాకుమారి, తహసీల్దారు శ్రీనివాసులు, ఇతర అధికారులు

ఎమ్మెల్యే విజయశ్రీకి పలువురి శుభాకాంక్షలు





ఎమ్మెల్యే విజయశ్రీకి కేక్ తినిపిస్తున్న మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం - ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే

సూళ్లూరుపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ జన్మదిన వేడుకలను బుధవారం టీడీపీ నాయకులు, అభిమానులు, కుటుంబ సభ్యుల నడుమ కోలాహలంగా జరుపుకున్నారు. సూళ్లూరుపేటలోని టీఆర్ఆర్ కల్యాణ మండపంలో కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే విజయశ్రీకి ఆమె తండ్రి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి టీడీపీ నాయకులు తరలివచ్చి ఎమ్మెల్యేను సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, పెంచలకోన ఆలయ మాజీ చైర్మన్ తానంకి నానాజీ ఎమ్మెల్యే నెలవల విజయశ్రీని సన్మానించారు. ప్రభుత్వాస్పత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. ఆస్పత్రిలో నిరుపయోగంగా ఉన్న ఎక్స్‌రే మెషిన్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. అంతకుముందు చెంగాళమ్మ ఆలయంలో విజయశ్రీ కుటుంబ సభ్యులు అభిషేక పూజలు చేయించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, ఎఫ్ఎస్‌సీఎస్ చైర్మన్ ఏజీ కిషోర్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి సుధాకర్‌రెడ్డి, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్, నాయకులు మాధవ నాయుడు, అలవల శ్రీనివాసులు, మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి: కురుగొండ్ల



మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

వెంకటగిరి, సెప్టెంబరు 23(ఆంధ్రజ్యోతి): ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతుండడంతో పట్టణంలోని లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించాలని అధికారులను ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ఆదేశించారు. పట్టణంలోని మల్లమ్మగుడి వీధి వద్ద కైవ్యానది ప్రవాహాన్ని బుధవారం కురుగొండ్ల పరిశీలించారు. మల్లమ్మ గుడి వీధిలో చింతచెట్ల వద్ద నివాసముంటున్న మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు ఎమ్మెల్యేను కలిసి తమకు అర్హత ఉన్నా టిడ్కో ఇళ్లు రాలేదని విన్నవించుకున్నారు. నదీ పరివాహక ప్రాంతాల్లో పేదలను గుర్తించి వారికి ఇళ్లు మంజూరు చేయాలని మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డిని ఆదేశించారు. అదేవిధంగా 12వ వార్డులో పారిశుధ్య పరిస్థితులు మెరుగు పరచకపోవడంతో దుర్గంధం వస్తోందని స్థానికులు చెప్పడంతో వెంటనే కాలువలు శుభ్రపరచాలని మున్సిపల్ కమిషనర్‌ను ఎమ్మెలే ఆదేశించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పునుగోటి విశ్వనాథ నాయుడు, సీఐ రమణ, ఎస్ఐ ఏడుకొండలు, నాయకులు పులికొల్లు రాజేశ్వరావు, బీరం రాజేశ్వరావు, మంకు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

పెళ్లకూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా బుధవారం టీడీపీ మండలాధ్యక్షుడు సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. తొలుత చిల్లకూరు వడ్డిపాళెంలో వెలసిన చండికా పరమేశ్వరి ఆలయంలో ఎమ్మెల్యే పేరిట పూజలు నిర్వహించారు. అనంతరం పెళ్లకూరు పీహెచ్‌సీలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వర్ణముఖి నది ఆనకట్ట ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దామెర ప్రసాద్ నాయుడు, నాయకులు మదన్ మోహన్ నాయుడు, నేలవల్లి సిద్దులయ్య నాయుడు, శాఖమూరి కృష్ణమ నాయుడు, బైనా సుబ్రహ్మణ్యంరెడ్డి, కోట రమేష్ తదితరులు పాల్గొన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న టీడీపీ మండలాధ్యక్షుడు సంచి కృష్ణయ్య తదితరులు

విద్యుదాఘాతంతో ఆవు మృతి

గూడూరు అర్బన్, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): స్థానిక సాధుపేట సెంటర్ సమీపంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుత్ తీగలు తగలడంతో ఆవు మృతిచెందింది. విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

చెరువు కలుజుకు మరమ్మతులు

బాలాయపల్లి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు జయంపు గ్రామంలోని చెరువు కట్ట కలుజు మంగళవారం కోతకు గురైన సంగతి తెలిసిందే. బుధవారం జలవనరులశాఖ ఏఈ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో కలుజు వద్ద మట్టి మూటలు వేసి తాత్కాలిక మరమ్మతులు చేపట్టారు.

టీడీపీతోనే యువతకు ఉపాధి: విజయశ్రీ

సూళ్లూరుపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): టీడీపీతోనే యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. బుధవారం సూళ్లూరుపేటలోని సత్యసాయి కల్యాణ మండపంలో నిర్వహించిన జాబ్‌మేళాను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఒక పరిశ్రమ ఏర్పాటు చేయకపోవడంతో యువత ఉపాధి లేకుండా నష్టపోయారన్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక రాష్ట్రంలో పరిశ్రమల స్థాపనకు పెట్టుబడి దారులు ముందుకు వస్తున్నారన్నారు. జాబ్‌మేళాకు 507మంది హాజరు కాగా, 284 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. వారికి ఎమ్మెల్యే నియామక పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, బెస్త కార్పొరేషన్ చైర్మన్ బొమ్మన్ శ్రీధర్ పాల్గొన్నారు.

వరద ప్రాంతాల్లో పోలీసుల ప్రత్యేక చర్యలు: ఎస్పీ



కలవకూరు చెక్‌డ్యాంను పరిశీలిస్తున్న ఎస్పీ సుబ్బరాయుడు

పెళ్లకూరు, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో వరద తాకిడి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు పోలీసులు తెలిపారు. బుధవారం మండలంలోని కలవకూరు వద్ద స్వర్ణముఖి నదిపై నిర్మించిన చెక్‌డ్యాంను అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు. వరద ఉధృతి అధికంగా ఉండడంతో చెక్‌డ్యాంపై రాకపోకలను మూసివేయాలని ఆదేశించారు. దీంతో డీఎస్పీ చెంచుబాబు, సీఐ సంగమేశ్వరరావు, ఎస్ఐ నాగరాజు ఆధ్వర్యంలో ముళ్లకంపలు, బారికేడ్లను దారికి అడ్డంగా పెట్టి దారి మూసివేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరికృష్ణ, వీఆర్వో వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలి




సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో కిరణ్మయి

సూళ్లూరుపేట, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో కిరణ్మయి అన్నారు. బుధవారం సూళ్లూరుపేట మండల పరిషత్ కార్యాలయంలో ఆమె నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబుతో కలిసి డివిజన్ పరిధిలోని అన్ని మండలాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ మరో రెండు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో కాళంగి నది, పాముల కాలువ, పుచ్చాకాలువల్లో ప్రవాహం అధికమయ్యే అవకాశం ఉందన్నారు. ఎటువంటి విపత్తునైనా ఎదుర్కొనేందుకు అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని సూచించారు. పోలీసులు, ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలన్నారు.

విపత్తు ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండండి

టెలి కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే సుధీర్



శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాల నేపథ్యంలో ఎమ్మెల్యే సుధీర్ అధికారులతో బుధవారం టెలి కాన్ఫరెన్సు నిర్వహించారు. భారీ వర్షాల కారణంగా సంభవించే విపత్తును ఎదుర్కోవడానికి అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి లోతట్టు ప్రాంత ప్రజలను తరలించాలన్నారు. ప్రభుత్వ భవనాలు చాలకపోతే ప్రైవేటు భవనాలను తీసుకోవాలని సూచించారు. కేంద్రాల్లో ఆహార ఏర్పాట్లు చేయాలన్నారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలను బయటకు రాకుండా చూడాలన్నారు. వర్షాలను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రాణ నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయు గుండం కారణంగా భారీ వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీనాయుడు ప్రకటనలో కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండి ప్రజల భద్రత కోసం ముందస్తు రక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. లోతట్టు ప్రాంతాల్లో ఉండే ప్రజలను తక్షణమే పునరావాస కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

● వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని టీడీపీ శ్రీకాళహస్తి మండల అధ్యక్షుడు అక్కింతల కృష్ణయాదవ్ సూచించారు. ముండ్లపూడి సెంటర్, అరవకొత్తూరు, బీసీ కాలనీ, ఉడమలపాడు యేరు, ఎర్రమరెడ్డిపల్లి వరవ కాలువ, పాతగుంట గ్రామాల్లో ఆయన పర్యటించారు.

● టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి నెమళ్లూరు బుజ్జి తన యూనిట్ పరిధిలోని పూసలవీధి, ఎన్టీఆర్‌నగర్, దేవరమిట్ట, సాతానుపాళెంలో ఇళ్లలోకి నీరు రావడం గుర్తించారు. పురపాలకసంఘ అధికారులతో దృష్టికి తీసుకెళ్లి నీటిని వెలుపలికి తీయించారు. ఎన్టీఆర్ నగర్‌లో రమణమ్మ ఇల్లు వర్షానికి దెబ్బతినింది. వీఆర్వో రేవతి తదితరులు పరిశీలించారు.

లోతట్టు ప్రాంత ప్రజలను ఆదుకోండి: సీపీఐ



శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): లోతట్టు ప్రాంతల ప్రజలను ఆదుకోవాలని సీపీఐ జిల్లా కార్యదర్శి మురళి అన్నారు. ఆయన పార్టీ శ్రేణులతో కలిసి మంగళవారం మండలంలోని ముండ్లపూడి ఎస్టీకాలనీలో సహాయక చర్యలు చేపట్టారు. ముండ్లపూడి ఎస్టీకాలనీకి రాకపోకలు నిలిచి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య పాల్గొన్నారు.

ముక్కంటి సేవలో ప్రముఖులు




ఆలయం వద్ద ఢిల్లీ హోంమంత్రి ఆశిష్ సూద్ - జస్టిస్ మానేంద్రనాథ్‌రాయ్‌కు ముక్కంటి జ్ఞాపిక అందజేస్తున్న అధికారులు

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బుధవారం పలువురు ప్రముఖులు వేర్వేరు సమయాల్లో దర్శించుకున్నారు. ఏపీ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ మానవేంద్ర నాథ్‌రాయ్, ఢిల్లీ రాష్ట్ర హోంశాఖ మంత్రి ఆశిష్ సూద్, మాజీ మంత్రి రోజా దర్శించుకున్న వారిలో ఉన్నారు. వారికి ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధి వద్ద వేదపండితులు వారిని ఆశీర్వదించి స్వామి అమ్మవార్ల తీర్థప్రసాదాలు అందజేశారు.

దుబాయి విమానాశ్రయంలో సీఎంకు స్వాగతం పలికిన మయూర్



శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నంలో నవంబరు 14, 15వ తేదీల్లో జరిగే ఇండస్ట్రియల్ ప్రమోషన్ మీట్ కోసం పారిశ్రామికవేత్తలను ఆహ్వానించేందుకు సీఎం చంద్రబాబు మూడు రోజుల పర్యటన నిమిత్తం బుధవారం దుబాయికు చేరుకున్నారు. అక్కడ శ్రీకాళహస్తికి చెందిన తిరుపతి జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్, ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్, ఉన్నం చైతన్యనాయుడు, ఏపీ బ్రాహ్మణ సంఘం కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్ ఎన్ఆర్ఐ వింగ్‌తో కలిసి సీఎంకు స్వాగతం పలికారు.

సహకార సంఘం చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన భాస్కర్‌యాదవ్



బుచ్చినాయుడుకండ్రిగ, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాటూరు సహకార సంఘ చైర్మన్‌గా వి.భాస్కర్‌యాదవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఆయనతో పాటుగా డైరెక్టర్లుగా మధునాయుడు(టీడీపీ), బాషా రాయల్ (జనసేన) బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా భాస్కర్‌యాదవ్ మాట్లాడుతూ... తనకు పదవి ఇచ్చిన సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్, సత్యవేడు నియోజకవర్గ టీడీపీ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ శంకరరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షుడు సుధాకర్‌నాయుడు, సీఈవో మహేష్ పాల్గొన్నారు.

వ్యర్థాల తొలగింపు

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): తొట్టంబేడు మండలం చియ్యవరంలో కాలువలో వ్యర్థాలు పేరుకుపోయి చిన్నపాటి వంతెన మార్గం మూసుకుపోయింది. దీంతో గ్రామస్తులు ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుధీర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచనలతో తొట్టంబేడు టీడీపీ మండల అధ్యక్షుడు రావిళ్ల మునిరాజానాయుడు, నాయకులు, తెలుగు యువత ఆధ్వర్యంలో ఎక్స్‌కవేటర్ సాయంతో కాలువను శుభ్రపరచి మార్గాన్ని సుగమం చేశారు. అధికారులు ఈ ప్రాంతంలో పర్యటించి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

రాజీనామా దిశగా వరదయ్యపాళెం ఎంపీపీ!

సత్యవేడు / వరదయ్యపాళెం, అక్టోబరు 22 (ఆంధ్రజ్యోతి): వరదయ్యపాళెం ఎంపీపీ పద్మప్రియ తన పదవికి రాజీనామా దిశగా అడుగులు వేస్తున్నట్లు సమాచారం. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీపీ అభ్యర్థిగా వైసీపీ మండల కన్వీనర్ దయాకర్‌రెడ్డి తన భార్య హేమలత రెడ్డిని, అదే సమయంలో మరో వైసీపీ సీనియర్ నేత దామోదర్‌రెడ్డి తన భార్య పద్మావతిని వేర్వేరు సెగ్మెంట్లలో బరిలోకి దించగా ఇద్దరు విజయం సాధించారు. అప్పటి వైసీపీ జిల్లా పెద్దల ఆశీస్సులతో దామోదర్‌రెడ్డి తన భార్య పద్మప్రియను ఎంపీపీగా చేసుకున్నారు. దయాకర్‌రెడ్డి అలకపాన్పు ఎక్కడంతో ఎంపీపీ పదవిని రెండున్నర సంవత్సరాలు పంచుకోవాలని సూచించారు. అయితే దయాకర్‌రెడ్డి ఎంపీపీ రేస్‌నుండి తప్పుకున్నారు. ఇటీవల మండలంలో వైసీపీలో నెలకొన్న రాజకీయ పరిణామలతో దయాకర్‌రెడ్డి అసమ్మతి ఎంపీటీసీ సభ్యులను తనవైపుకు తిప్పుకుని ఎంపీపీపై అవిశ్వాస తీర్మానానికి తెరలేపారు. గతనెల 23న 9మంది ఎంపీటీసీ సభ్యులను క్యాంపుకు తరలించారు. దీంతో ఆ పార్టీ జిల్లా పెద్ద జోక్యం చేసుకుని పద్మప్రియతో రాజీనామా చేయించాలని దామోదర్‌రెడ్డిని ఆదేశించారు. నెల రోజులవుతున్నా రాజీనామా చేయకపోవడంతో దామోదర్‌రెడ్డిని పార్టీనుంచి తప్పించేందుకు జిల్లాపెద్ద నిర్ణయించినట్టు సమాచారం. దీంతో దామెదర్ రెడ్డి తన భార్య పద్మప్రియ చేత ఎంపీపీ పదవికి రాజీనామా చేయించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది.

ఆగని వర్షం
స్తంభించిన జనజీవనం

● శ్రీకాళహస్తి, కేవీబీపురంలలో మోస్తరు వాన

● రేణిగుంట, ఏర్పేడు, బీఎన్‌కండ్రిగ, సత్యవేడు, నాగలాపురంలల్లో ఉధృతంగా పారుతున్న ఏర్లు






జంగాలపల్లి చెరువుకు గండి - కొత్తవీరాపురం, మోదుగులపాళెం వద్ద పోలీసుల బందోబస్తు- కాళంగి జలాశయం గేట్లను పరిశీలిస్తున్న అధికారులు - పూడి గ్రామాల మట్టివంతెనపై ప్రవహిస్తున్న నీరు






కాళంగి ఏటిని పరిశీలిస్తున్న ఎస్ఐ - బీఎన్‌కండ్రిగలో కుంగిన రోడ్డు - అంబూరు వద్ద నీటమునిగిన వరి చేలు - జలమయమైన ఎస్ఎస్‌బీ పేట ప్రధాన రహదారి

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తిలో బుధవారం వేకువజామున మోస్తరు వర్షం కురిసింది. ఉదయం 8 గంటల వరకు వర్షం జోరుగా కురిసింది. అధికారులు పాఠశాలలకు సెలవు ప్రకటించారు. ఆ తరువాత 9గంటల ప్రాంతం నుంచి అడపాదడపా జల్లులు కురిశాయి. రాత్రి 8గంటల సమయంలో మళ్లీ భారీ ఉరుములు, మెరుపులతో వర్షం కురిసింది. బుధవారం ఎగువ ప్రాంతాల నుంచి స్వర్ణముఖి నదిలోకి నీరు చేరడంతో స్వల్పంగా నీటి ప్రవాహం పెరిగింది.

ఏర్పేడు (ఆంధ్రజ్యోతి): మండలంలో పలు వాగులు, వంకలు, పొంగిపొర్లాయి. మోదుగులపాళెం, కొత్తవీరాపురం మధ్య స్వర్ణముఖి నది లోలెవల్ వంతెనపై నీరు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ఏర్పేడు సీఐ శ్రీకాంత్‌రెడ్డి, తహసీల్దారు భార్గవి, ఎంపీడీవో సౌభాగ్యం ఆధ్వర్యంలో దారిని తాత్కాలికంగా మూసివేశారు. దీంతో రెండు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మునగలపాళెం, గుడిమల్లం నీత కాలువ వద్ద స్వర్ణముఖి ఉధ్రుతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఇసుకతాగేలి పంచాయతీ కార్యాలయంలోకి నీరు చేరడంతో సున్నపు, బ్లీచింగ్ బస్తాలు తడిసి ముద్దయ్యాయి. జంగాలపల్లి చెరువు కట్ట తెగింది. అప్రమత్తమైన ఇరిగేషన్ శాఖ అధికారులు, గ్రామస్తుల సాయంతో మరమ్మతులు చేపట్టారు. పాగాలి, పంగూరు పంచాయతీల్లో ఉన్న అనేక పరిశ్రమలకు శ్రీకాళహస్తి నుంచి ఒకే మార్గం ఉంది. ఈ మార్గంలో పాగాలి, కాట్రకాయలగుంట మధ్య ఊరందూరు చెరువులోకి వెళ్లే పెద్దకాలువ ఉధృతంగా ప్రవహిస్తుండడంతో కార్మికులు విధులకు వెళ్లలేకపోయారు.

కేవీబీపురం (ఆంధ్రజ్యోతి): మండలంలోని కోవనూరు ప్రధాన రహదారి వద్ద ఉన్న కాళంగి కాలువ పొంగడంతో శ్రీకాళహస్తి నుంచి పిచ్చాటూరుకు రాకపోకలను నిలిచిపోయాయి. రాజుల కండ్రిగ వద్ద పూడి గ్రామాలకు వెళ్లే కాళంగియేరుపై మట్టి వంతెనపై కొంతమేర నీరు ప్రవహిస్తోంది. బుధవారం మధ్యాహ్నం నుంచి వర్షం తెరపనివ్వడంతో మట్టి వంతెన నిలిచి ఉంది. దీంతో పూడి గ్రామాల ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. కాళంగి జలాశయంలో 215 అడుగులకు నీరు చేరిందని ఏఈ బాబు తెలిపారు. అలాగే 18 గేట్ల వద్ద మూడు అడుగుల మేర నీరు చేరిందని ఇక్కడ కొన్ని షట్టర్ల సాంకేతిక లోపం ఉండటంతో మెకానిక్‌లు మరమ్మతులు చేస్తున్నారని చెప్పారు.

బుచ్చినాయుడుకండ్రిగ (ఆంధ్రజ్యోతి): మండలంలో పలు గ్రామాల్లో వరి చేలు నీట మునిగాయి. పంది కాలువ, చీకటి కాలువ, ఏడుగండ్ల వారిధి, వెస్ట్‌వరత్తూరు, కారణి మధ్య ఉధృతంగా పారుతున్న కాళంగి నదిని ఎస్ఐ హరిప్రసాద్ పరిశీలించారు. తెలుగుగంగ ప్రధాన కాలువలో నీటి ఉధ్రుతి ఎక్కువ కావడంతో 115 కిలోమీటర్ వద్ద తెలుగుగంగ అధికారులు గేట్లు ఎత్తి 100 క్యూసెక్కుల నీటిని ఉబ్బలమడుగు వాగుకు విడుదల చేశారు. ఇక బీఎన్‌కండ్రిగ ప్రధాన రహదారి పక్కన వేసిన గ్యాస్ పైపు లైను వర్షాలకు కుంగింది. ఆలత్తూరు రోడ్డుపై గుంతలను ఎస్ఐ హరిప్రసాద్ స్థానికుల సహకారంతో ఎక్స్‌కవేటర్‌తో పూడ్పించారు.

నాగలాపురం (ఆంధ్రజ్యోతి): భారీ వర్షాలకు నందనం గ్రామానికి వెళ్లే మార్గంలో వంక ఉధృతంగా ప్రవహిస్తుండడంతో రాకపోకలు స్తంభించాయి. సురుటుపల్లి వద్ద అరుణానది జలకళ సంతరించుకుంది. దాదాపు 5 అడుగుల మట్టం వరకు చేరుకుంది. పలువురు చిన్నారులు చేపల వేటకు సాహసం చేస్తున్నారు.

పిచ్చాటూరు (ఆంధ్రజ్యోతి): మండలంలోని తమిళనాడు సరిహద్దులో గ్రామాలైన ఎస్ఎస్‌బీ పేట, హనుమంతాపురం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి జలమయంగా మారింది.

వరదయ్యపాళెం (ఆంధ్రజ్యోతి): వర్షాల ధాటికి మండలంలో పలు వాగులు, వంకలు ఉధృతంగా ప్రవహించాయి. గోవర్ధనపురం వద్ద బ్రిడ్జిపై నీరు ప్రవహించింది. దీంతో శ్రీకాళహస్తి మార్గంలో వెళ్ళే వాహనాల రాకపోకలను ఆపి వేశారు. ఎస్ మల్లికార్జున సిబ్బందితో బ్రిడ్జి వద్దకు చేరుకుని ప్రయాణికులను తాళ్ల సాయంతో అవతలి వైపుకు చేరవేశారు. సంతవేలూరుకు వెళ్లే మార్గంలో సీఎల్ఎన్‌పల్లె వద్ద పాముల కాలువ ఉధ్రుతంగా మారింది. వరి పొలాలు నీట మునిగాయి.

సత్యవేడు (ఆంధ్రజ్యోతి): ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకు సత్యవేడు పట్టణంలో వీధులు జలమయ్యాయి. చెరువులు జలకళ సంతరించుకుంటున్నాయి. మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు మండలంలో 70 మి.మీ వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

నారాయణవనం (ఆంధ్రజ్యోతి): గత మూడు రోజులుగా కకురుస్తున్న వర్షాల ప్రభావంతో నారాయణవనం మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం కైలాసనాథ కోన జలపాతం ఉధృతంగా పడుతోంది. వర్షాలు కొనసాగుతున్న నేపథ్యంలో పర్యాటకులను తాత్కలికంగా నిలిపివేసినట్లు ఆలయ అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జడ్పీటీసీ సభ్యుడు సుమన్ కుమార్ సూచించారు. తిరువట్యంలో గర్భిణులను సురక్షిత ప్రాంతానికి తరలించారు.

రేణిగుంట (ఆంధ్రజ్యోతి): వర్షాలకు పంచాయతీ పరిధిలోని పాంచాలినగర్ ఆరో వీధి, రజక, భగత్‌సింగ్, నేతాజీ కాలనీల ముంపునకు గురయ్యాయి. దీంతో ఇక్కడి ప్రజలకు మధ్యాహ్నం భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. జీపాళెంలోని కుర్రకాలువ చెరువు నిండింది. కలుజుకు అడ్డంగా గోడ నిర్మించడంతో నీరంతా పద్మానగర్‌ను ముంచెత్తింది. దీంతో పలువురిని పునరావాస కేంద్రానికి తరలించారు. ప్రగతినగర్‌లో టీడీపీ నాయకులు భోజనం ప్యాకెట్లను పంపిణీ చేశారు. కల్లూరు- అత్తూరు మధ్య వంక ప్రవాహంతో రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. అన్నాస్వామిపల్లి వంక పొంగడంతో వెంకటాపురం, అన్నాస్వామిపల్లి గ్రామాలకు రాకపోకలు స్తంభించాయి. మల్లిమడుగు రిజర్వాయర్ నిండింది. ఇప్పటి వరకు 366 ఎఫ్‌టీలకు నీరు చేరింది. గేట్లు ఎత్తే అవకాశం ఉండడంతో సమీప గ్రామల్లో అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. తూకివాకం రైల్వే వంతెన సమీపంలో మట్టి కుంగిపోయింది. మండలంలో 250 హెక్టార్లో వరి నాట్లు వేయగా ప్రస్తుతానికి కురుస్తున్న వర్షాలకు ఎటువంటి నష్టం సంభవించ లేదని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. అర్బన్ పోలీసులు, గాజులమండ్యం పోలీసులు లోతట్టు ప్రాంతాల్లో పర్యటించి ప్రజలను అప్రమత్తం చేశారు.






నీటమునిగిన భగత్‌సింగ్ కాలనీలో తహసీల్దార్, ఎంపీడీవో, టీడీపీ నాయకులు - అత్తూరు వంక, అన్నాస్వామిపల్లె వంక వద్ద పోలీసుల పహారా - మల్లిమడుగు డ్యాంను పరిశీలిస్తున్న పోలీసులు



నీట మునిగిన నందనం గ్రామ రహదారి

ఐసర్‌లో ఘనంగా స్వచ్ఛోత్సవ్




స్వచ్ఛతే సేవపై ప్రతిజ్ఞ చేస్తున్న అధికారులు, విద్యార్థులు

ఏర్పేడు, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని జంగాలపల్లికి సమీపంలోని ఐసర్‌లో కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛోత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఏర్పేడు మండలంలోని జంగాలపల్లి వద్దఉన్న ఐసర్‌లో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, బోధన, బోధనేతర సిబ్బందికి స్వచ్ఛతే సేవపై అవగాహన కల్పించారు. ఈ సదస్సులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్స్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్‌చంద్ర మాట్లాడుతూ.. భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలు ఎదుర్కొంటున్న పారిశుధ్య నిర్వహణ సవాళ్లకు ఐసర్ విద్యార్థులు, శాస్త్రవేత్తలు వినూత్న పరిష్కారాలు కనుగొనాలని పిలుపునిచ్చారు. పెరుగుతున్న పట్టణీకరణ, మారుతున్న ప్రజా అలవాట్లతో దేశం ఎదుర్కొనే పారిశుధ్య, పర్యావరణ సమస్యల పరిష్కారమే మానవాళి మనుగడకు కీలకమని ఆయన తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ స్వచ్ఛ భారత్ అభియాన్ 2014లో ప్రారంభించిన నాటినుంచి గ్రామాల్లో, పట్టణాల్లో స్వచ్ఛత పట్ల సమాజంలో సానుకూల ఫలితాలను ఇస్తోందన్నారు. ఆరు లక్షలకు పైగా గ్రామాలు బహిరంగ మలవిసర్జన నుంచి బయటపడగా దేశంలో 85శాతానికి పైగా గృహాల్లో మరుగుదొడ్ల నిర్మాణం జరిగిందన్నారు. దీంతో ఆరోగ్య, ఆర్థిక సూచికల్లో భారత్ పైకి చేరుతోందని తెలిపారు. 2047కల్లా వికసిత్ భారతదేశంగా ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలబెట్టడానికి ప్రతి పౌరుడు పారిశుధ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించడమే స్వచ్ఛతాహీ సేవ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఐసర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ హుస్సేన్ భుక్యా మాట్లాడుతూ... కళాశాలను పరిశుభ్రంగా ఉంచడంలో అధ్యాపకులు, విద్యార్థులు కృషి ఎన్నదగినదన్నారు. కళాశాల ఆవరణాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చడంలో ముందడుగు వేస్తున్నామని తెలిపారు. డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీకుమార్ హిమాన్షు శేఖర్ మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించేందుకు కళాశాల ఆవరణలో 'అమ్మ పేరిట మొక్క' కార్యక్రమం ద్వారా మొక్కలను నాటుతున్నామని తెలిపారు. ఇక స్వచ్ఛతే సేవపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

అలరించిన నృత్య ప్రదర్శన



శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తీశ్వరాల యంలోని బ్రహ్మగుడి వద్ద కార్తీక మాసోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం పలువురు కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపకాలు భక్తులను అలరించాయి. కళాకారులు పలు భక్తిగీతాలకు నృత్యప్రదర్శన చేశారు. వారికి ఆలయ అధికారులు స్వామిఅమ్మవారి జ్ఞాపిక, తీర్థప్రసాదాలు, ప్రశంసాపత్రాలు అందజేశారు.

రాష్ట్రస్థాయి వ్యాసరచన పోటీలకు షాహినా

నాగలాపురం, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి వ్యాసరచన పోటీలకు పట్టణంలోని అక్షర కళాశాలకు చెందిన విద్యార్థి ఎస్.కె.షాహినా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్ బుధవారం తెలిపారు. తిరుపతిలో శ్రీ సత్యసాయి సేవా ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో షాహినా మొదటి స్థానంలో నిలవడంతో రాష్ట్రస్థాయికి ఎంపికైంది. ఈ మేరకు షాహినాను కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌కుమార్, కరస్పాండెంట్ ఉదయకుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

లక్ష్మీనరసింహ స్వామి సేవలో శంకర్‌రెడ్డి



నారాయణవనం, అక్టోబర్ 22(ఆంధ్రజ్యోతి): మండలంలోని సింగిరికోన లక్ష్మీ నరసింహస్వామి సేవలో సత్యవేడు నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త కూరపాటి శంకర్‌రెడ్డి పాల్గొన్నారు. నారాయణవనం టీడీపీ మండల మండల అధ్యక్షుడు గిరిబాబు సహా పలువురు శంకర్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. ఈక్రమంలో లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

1టౌన్ సీఐ బదిలీ

శ్రీకాళహస్తి, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి): శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ గోపిని అధికారులు వీఆర్‌కు బదిలీ చేశారు. ఆయన స్థానంలో తిరుపతి క్రైం స్టేషన్‌లో పనిచేస్తున్న ప్రకాష్‌ను నియమించారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

రేణిగుంట, అక్టోబరు 22(ఆంధ్రజ్యోతి) : మండలంలోని కుర్రకాలువ పద్మానగర్‌లోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ.1150 స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ సుధాకర్ తెలిపారు.

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
తిరుపతి - 9703618708, 9030367786
9703618705, 9703618710
9985411629, 9985410347, 9985411003
చిత్తూరు - 9985411584, 9985403122
మదనపల్లె - 9985417476, 9848161191
కుప్పం - 9985403032 పలమనేరు - 9985403032
పుంగనూరు - 9985403204, పీలేరు - 9985403045
పుత్తూరు - 9985411598, శ్రీకాళహస్తి - 9985411596

CHANGE OF NAME
I, PUROHIT VIJAYA RAJ GIRIDHAR LAL (Old Name) S/o PUROHIT VIJAYARAJ, residing at D .No . 11-502 ,Church Street, Chittoor Town and District ,A P 517001 hereby declare that I have changed my name as VIJAYARAJ GIRIDHARILAL (New Name) for all future purposes.
AJT - 4694

CHANGE OF SURNAME
I, MORTA CHANDINI (Old Name) W/o MOHAMMED NISAR AHAMED R/o.Plot No.9, Ground Floor, Bank Colony, Pudipatla, TIRUPATI Dt. AP-517505 .I changed my Surname to MOHAMMED CHANDINI (New Name) W/o MOHAMMED NISAR AHAMED. Henceforth I will be krown as MOHAMMED CHANDINI (New Name).
AJT - 1743

TOLET
Two Bed Room Flat With Car parking Facility Available Adress 19-9-61,B1,Old Truchanoor Road, OPP Electrical DE Office,Jayalakshmi Colony, Tirupati Con: 8074282118
AJT -1733

బంగారం కొనబడును
మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ సంప్ర:7382114647.
AJA- 246955

CHANGE OF NAME
I, PACHIPULUSU SUREKA W/o PACHIPULUSU SOMASEKHAR (Old Name), R/at DNo.11-162, Sipay Street, MADANAPALLE-517325, ANNAMAYYA DIST, AP. I have changed my name to PACHIPULUSU SUREKHA (New Name).
AJT - 1742

WANTED
తిరుపతి , చెర్లోపల్లి, రేణిగుంటలో సెక్యూరిటీ గార్డ్స్ & హౌస్ కీపింగ్ లేడీస్ నార్త్ ఇండియన్స్ వర్కర్స్ కావలెను. సంప్ర.: 9492741481, 96426 21438
AJT - 1730

RENT / LEASE
For Rent / Lease – Fully Furnished Building in Tirupati Available: A 3-floor independent building, each floor a 2BHK luxury unit with AC, modern interiors, and premium furnishings. Ideal for Airbnb, homestay, or family use. Location: Mulasthanna Yellamma Temple Road, Opp. Subash Nagar, Near Leelamahal Circle, Korlagunta, Tirupati – 517501. Contact: +1 9492067830
AJT - X

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్

పాఠకులకు ముఖ్యగమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు. మేనేజర్ - ఏడివిటి